# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 336 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 25-11-2025 పేజీలు : 12 వెల రూ.3/

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స


వివరాలు 2లో..





## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

ఎకరం ధర రూ.137.25 కోట్లు

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

### సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి




2 లో..


- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడ లేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి


2




### కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి

### కార్పొరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు.



## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

వసతుల కల్పనకు కేంద్రం చర్యలు

సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం

జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి



## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు

### ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు

### మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు



కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి చేసిన అవినీతికి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బపడిందని వ్యాఖ్యలు చేశారు. ఆయన మూడు నాలుగు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని.. చెప్ప లేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మార్వో ఆఫీస్‌ను కాల్చేస్తే కూడా ప్రజలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని.. ఎదురు తిరిగిన 32 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారంటూ మాజీ మంత్రిపై ఫైర్ అయ్యారు.

## అధికారిక వాహనం వదిలిన మాజీ సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ,

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేసారు. ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును కొత్త సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలి వెళ్లినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. నిబంధనల ప్రకారం సీజేఐగా పదవీవి రమణ చేసిన అనంతరం మాజీ సీజేఐలు సీజేఐకి ప్రభుత్వం ఇచ్చే ఇతర సౌకర్యాలను వీడాల్సి ఉంటుంది.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపద ముర్ము

హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

న్యూఢిల్లీ,



భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం

హైదరాబాద్,


తెలుగు సినిమా రంగంలో మరో విషాద సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం చెందారు. మాస్ మహరాజా రవితేజ కెరీర్ ప్రారంభ దినాల్లో ఆయన హీరోగా తెరకెక్కిన సినిమా 'మనసిచ్చాను'. సిహెచ్ సుధాకర్ నిర్మించిన ఈ సినిమాతో ప్రమోద్ కుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు.

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి


### కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స




**ముంబై,**




భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు



వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్



ధర్మేంద్ర అంత్య క్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.



# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

**చదువుతోనే ఉజ్వల భవిష్యత్**

**కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్**

**తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి**

**అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి**

**గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే**

**అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం**

**సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**



**కొడంగల్,**

మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

**కౌన్సిల్ సమావేశంలో**

**సమస్యలపై పోరాడాలి**

**గరేటర్ కార్పోరేటర్లకు**

**కెటిఆర్ దిశానిర్దేశం**



**హైదరాబాద్,**



జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## సామాజిక తనిఖీలు ప్రారంభం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 24:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీలు ప్రారంభమయ్యాయి. బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న భోజనం ఎర్రగుంట్ల గ్రామాలలో సోమవారం అధికారులు గ్రామసభలు నిర్వహించి సామాజిక తనిఖీలను చేపట్టారు. 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి వరకు గ్రామాలలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి జరిగిన పనులకు గ్రామసభలలో శ్రామికులకు అధికారులు వివరించారు. ఎర్రగుంట్ల గ్రామంలో వస్తువుల రూపంలో మూడు.27 లక్షలు వేతనాల రూపంలో ఇదే 9.2 ఎర్రగుంట్ల గ్రామంలో వస్తువుల రూపంలో మూడు.27 లక్షలు వేతనాల రూపంలో 29.02 లక్షలు ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు. భోజనం గ్రామంలో వస్తువుల రూపంలో 28.4 లక్షలు వేతనాల రూపంలో 7.49 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది అని గ్రామసభలో అధికారులు వివరించారు. ఈ సామాజిక తనిఖీల గ్రామ సభలలో వ్యవసాయ అధికారి పవన్ కుమార్,జాతీయ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధ,డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం, డిఆర్పి పెద్దయ్య, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు, ఆయా గ్రామాల కార్యకర్తలు ఉపాధి హామీ పథకం సిబ్బంది శ్రామికులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి అందరూ సహకరించండి.



**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల.**

ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న దేశవ్యాప్తంగా నిర్వహించే సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సైనికుల సంక్షేమ నిధికి జిల్లా ప్రజలు ఉదారంగా చేయూత అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఫ్లాగ్ డే పోస్టర్లను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సైనిక సంక్షేమ అధికారి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో శత్రువులను ఎదుర్కొంటూ, అంతర్గత విపత్తుల సమయంలో ప్రజలను రక్షిస్తూ సాయుధ దళాలు దేశం కోసం అపారమైన త్యాగాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వారి సేవలు, త్యాగాలను స్మరించుకునేందుకు, వారి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఫ్లాగ్ డే నిధి సేకరణ చేపడతామని తెలిపారు. వరదలు, భూకంపాలు వంటి విపత్తుల్లో ప్రజలను రక్షించడం నుండి ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేయడం వరకు భారత సైన్యం కీలక పాత్ర పోషిస్తోందని ఆమె గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రతి పౌరుడు తన వంతు సహాయం అందించాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్



**భూపాలపల్లి నవంబర్ 24 పల్లె వెలుగు ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు రక రకాల సమస్యలపై దరఖాస్తులు ఇస్తున్నారని స్వీకరించిన దరఖాస్తులు పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణికి 61 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ కు సన్మానం

### శుభాకాంక్షలు తెలియజేసిన ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 24**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్గా నియమితులైనందుకు ఎమ్ హెచ్ పి యస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫారుఖ్ షుబ్లి విజయవాడలో ఆదివారం వారి కార్యాలయంలో శాలువా కప్పి బొకేలతో అందించి అభినందనలు తెలియజేసిన ఎమ్ హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి, ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్. టిడిపి అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు టిడిపి కూటమి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి మైనార్టీ వర్గాన్ని టిడిపి కూటమి వైపు తిప్పడంలో సఫలీకృతులైన ఫారుఖ్ షుబ్లి వారి విధేయత ,విశ్వాసము, కృషి, అంకితభామును గుర్తించి ఈరోజు ఉర్దూ అకాడమీ చైర్మన్గా నియమించడం అనేది అభినందనీయం. చంద్రబాబు అండగా పోరాడుతూ జగన్ రెడ్డి



పాలనలో 8 కేసులు మోసుకొని జైలుకు వెళ్లి వచ్చిన షుబ్లీ గుర్తుపెట్టుకుని చంద్రబాబు, యువ మంత్రి నారా లోకేష్ ఆయనకు రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించటాన్ని ఫారుఖ్ షుబ్లి అభిమానులు, మైనారిటీలు ఈ విషయం పట్ల సంతోషంగా ఉన్నారు. అన్ని వర్గాలకు దగ్గరగా ఉండే షుబ్లీ మత సామరస్యానికి చేస్తున్న సేవా కార్యక్రమాలు, రాజకీయంగా,సామాజికంగా మైనారిటీలకు తగు స్థానం ఉండాలని అదేవిధంగా ఎప్పటికప్పుడు మౌజాన్లు, ఇమామ్లకు రావాల్సిన జీతాలను సకాలంలో పడేటట్లు చంద్రబాబు ఒప్పించడంలో నిరంతరం కృషి చేస్తూ మైనార్టీ శాఖ మంత్రి యన్ యమ్ డి ఫారుఖ్ సహకారంతో మైనారిటీలకు సంబంధించి ఎన్నో సమస్యలు పరాష్కారం చేస్తూ ఉన్నటువంటి ఫారుఖ్ షుబ్లి రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ మైనారిటీల కోసం, ఉర్దూ భాషాభివృద్ధికి మాత్రమే కాకుండా అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతారనటంలో అతిశయోక్తి లేదు.ఇది ఆయన నైజం కూడా. అదేవిధంగా అత్యంత వెనుకబడిన ఆదోని ప్రాంతాన్ని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయటం కోసం ప్రభుత్వాన్ని ఒప్పించేటందుకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేయటం జరిగింది. ఉర్దూ అకాడమీ చైర్మన్ పదవిని విజయవంతంగా నిర్వహించాలని శుభాకాంక్షలు తెలపటం జరిగింది.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 82 ఫిర్యాదులు.

విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం.

ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 24-11-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కర వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ ఫిర్యాదిదారుల నుంచి 82 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

ఫిర్యాదులలో కొన్ని....

1.ఇంటి స్థలం ఇప్పిస్తానని ఆరు లక్షలకు గాను నాలుగు లక్షలు తీసుకొని



ఇంతవరకు ఇంటి స్థలం ఇవ్వకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నరసింహులు మోసం చేసినాడని నాకు న్యాయం చేయండని నెహ్రూనగర్ గ్రామానికి చెందిన భువనేశ్వరి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

2.తప్పుడు దస్తావేజులు సృష్టించి తనది కానీ స్థలాన్ని తనదేనని నమ్మించి పది లక్షల రూపాయలు బెస్త. నాగరాజు తీసుకొని మోసం చేసినాడు నాకు న్యాయం చేయండని యాళ్ళూరు గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.3.యర్రగుంట్ల గ్రామం నందు అంగన్వాడి ఆయా గా ఉద్యోగం ఇప్పిస్తానని కాలూరి ఇమ్మానియేల్ నా వద్ద నుండి



2,50,000/- రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినాడని నాకు న్యాయం చేయండి నంద్యాల పట్టణానికి చెందిన డి.కాశమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.4.ప్రతి నెల డబ్బులు ఇస్తానని ఖాజా హుస్సేన్ నా ట్రాక్టర్ తీసుకొని పోయి డబ్బులు ఇవ్వకుండా ట్రాక్టర్ తెచ్చి ఇవ్వకుండా నన్ను మోసం చేసినాడని నేను ఇంటి దగ్గరకు వెళ్లి అడిగితే బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని వెలుగోడు గ్రామానికి చెందిన ముర్తుజావలి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన సమస్యలపై త్వరగతిన పరిష్కరిస్తామని అర్జీదారులకు ఎస్పీ హామీ ఇచ్చారు.

# దగా అవుతున్న రైతన్నలు

-పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతన్నలు.

వేరుశనగ, వరి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

పండించిన పంటలకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలి.

సీసీఐ కేంద్రాలలో పత్తి కొనుగోళ్ల నిబంధనలను సడలించాలి.

రైతు సంఘం నాయకులంద ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్కు వినతి పత్రం.

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 24:**

వరి,వేరుశనగ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తక్షణమే కనీసం మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని. సీసీఐ నిబంధనలను సడలించి రైతుల దగ్గరున్న పత్తినంత కొనుగోలు చేయాలని ఈ దినము రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు పత్తి రైతుల సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లయ్య మాట్లాడుతూ ఈ ఏడాది పత్తి వేరుశనగ వరి పంటల ధరలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. కనీస మద్దతు ధరలు అమలు కాకపోవడం వల్ల పెద్ద ఎత్తున రైతులు నష్టపోతున్నారన్నారు. సీసీ ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి ఏమాత్రం సరిపోవటం లేదన్నారు. సీసీఐ నిబంధనల పేరుతో రైతుల దగ్గర ఉన్న అరకొరగా పత్తిని కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతుల దగ్గర ఉన్నటువంటి కొనుగోలు చేయడం లేదన్నారు. స్లాట్ బుక్ చేసుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. నాణ్యమైన పత్తిని మాత్రమే కొనుగోలు చేసి తడిసిన గుద్ది పత్తిని కొనడం లేదన్నారు. దీనివల్ల రైతులు అయిన కాడికి వ్యాపారస్తులు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారు.



అలాగే వరి పంట, వేరుశనగ పంటను రైస్ మిల్లులో కానీ మార్కెట్ యార్డ్ లో కానీ చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. వేరుశనగ పంట కనీసం మద్దతు ధర క్వింటాలకు 7260 రూపాయలు అమలు కావడం లేదన్నారు. వరి పంట క్వింటాలకు ఏ గ్రేడ్ రకంకు క్వింటాలకు 2389 రూపాయలు బి గ్రేడ్ రకము కుంటాలకు 2369 రూపాయలు అమలు కావడం లేదన్నారు. వరి పంటను కేవలం క్వింటాలకు 1800 నుండి 2000 రూపాయలు వరకు ఉన్నది. అలాగే వేరుశనగ పంట క్వింటాల్కు 5000 రూపాయల నుండి 6500 వరకు ధర ఉన్నది. దీనివల్ల రైతులు క్వింటాలు 600 రూపాయలు నష్టపోతున్నారు. వేరుశనగ రైతులు క్వింటాలుకు 2000 రూపాయలు వరకు నష్టపోతున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి, వేరుశనగ పంటలను కొనుగోలు చేయాలని అలాగే ఆదోనిలో వేరుశనగ గ్రేడింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు. సీ సీ ఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తిగా పత్తి కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హనుమంతు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచ సూత్రాలతో రైతుల అభివృద్ధి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 24:

బండి ఆత్మకూరు మండలంలో చేపట్టిన సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మండల అధికారులు పేర్కొన్నారు. సోమవారం ఇంటింటా జరుగుతున్న సర్వే ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, తహసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి పర్యవేక్షించారు. మండలంలోని ప్రతి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది ప్రతిరోజూ 30 ఇళ్లు 90 రైతు కుటుంబాలను కలిసి అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన ఐదు సూత్రాలను ప్రజలకు వివరించాలని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,వ్యవసాయ సాంకేతికత, ఆహార శుద్ధి, మరియు ప్రభుత్వ మద్దతు గురించి రైతులకు వివరించి, ఏపీఎంఎస్ యాప్ నందు జియో ఫినిషింగ్ ద్వారా పకడ్బందీగా నమోదు చేయాలని, సిబ్బందికి సూచించారు. రానున్న రవి 2025 మరియు ఖరీఫ్ 2026 కు వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక తయారీకి రైతుల అభిప్రాయాలు తెలపాలని ఏవో కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు పశువైద్యాధికారి అనూష వ్యవసాయ విస్తరణ సిబ్బంది సింధు, వీఆర్ఓ నాగార్జున,పంచాయతీ కార్యదర్శి అక్బర్, గ్రామ టీడీపీ నాయకులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, అంజద్ అలీ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఓబుల్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ మద్దతు

-ర్యాలీగా దీక్షా శిబిరం చేరి సంఘీభావం

ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 24

ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదోని పట్టణంలోని భీమాస్ కూడలిలో గత కొద్దిరోజులుగా దీక్ష చేస్తున్న పెద్ద హరివాణం మండలం మరియు ఆదోని జిల్లా సాధన సమితికి ఆదోని నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ బండారి గిడ్డయ్య ఆధ్వర్యంలో 50 మంది ఎంఆర్పిఎస్ కార్యకర్తలతో జెండాలు చేతపట్టి మున్సిపల్ మైదానం నుండి బయలుదేరి దీక్షా శిబిరం వరకు ర్యాలీగా వెళ్లి ఆదోని జిల్లా ఏర్పాటు దీక్షకు సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా %మీఆ% కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ %మీఆ% జిల్లా నాయకులు పి ఎస్ విరేష్ మాదిగ %వీఆ% జిల్లా నాయకులు ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డయ్య మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం నాలుగు మండలాలుగా ప్రకటించాలని అదేవిధంగా



ఆదోనిని కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదోని డివిజన్ పరిధిలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలు జిల్లా కేంద్రం కర్నూలుకు వంద కిలోమీటర్లు పైగా దూరం ఉన్నాయని తమ యొక్క పనుల కోసం ప్రజలు కర్నూలుకు పోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదని తెలియజేశారు. ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయడానికి ఆదోని డివిజన్ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నందున ఆదోని చుట్టుపక్కల ఉన్నటువంటి నియోజకవర్గాలను కలుపుకొని కొత్త జిల్లాగా ఏర్పాటు చేసి ప్రజల యొక్క ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఆదోని కొత్త జిల్లాగా ఏర్పడితే జిల్లాస్థాయి కార్యాలయాలు ఏర్పడంతో ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, వ్యాపారాలకు ప్రోత్సాహం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి, పెద్ద హరివనం మండల సాధన సమితి నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు ఆదోని టౌన్ ఇన్చార్జి గుమ్మల బాలస్వామి హాజరు మాజీ పట్టణ అధ్యక్షులు మాధన్ జగన్ మాదిగ ఆదోని టౌన్ కో కన్వీనర్ దత్తు మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి నరసింహులు మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎం కిరణ్ మాదిగ ఎమ్మెస్ పి టౌన్ నాయకులు ఎం శాంతరాజు మాదిగ మాదాస్ తిప్పన్న మాదిగ పరమేష్ మాదిగ శివ నకుల రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ ఆనంద్ రామకృష్ణ నాగరాజు అనిల్ మాదిగ గిరి.8 వాడి ఇంచార్జ్ కాంతరాజు రామంజి నాగరాజ్ అంజి నరసన్న రాఘవేంద్ర తదితరులుపాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొందించండి.



జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజల్లో హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొందితేనే జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చడం సాధ్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా వైద్య %డ% ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్.ఐ.వి/ఎయిడ్స్ చట్టం%-%2017 మరియు తల్లి%-%బిడ్డ రక్షణపై అవగాహన కల్పించే గోడ పత్రికను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పెద్ద ఎత్తున కృషి చేయాలన్నారు. ఈ చట్టం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఆమె సూచించారు. గోడ పత్రికలను జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణీ చేయాలని తెలిపారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ బాధితులపై వివక్ష లేకుండా సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించడం, అలాగే తల్లిలో నుండి శిశువుకు హెచ్.ఐ.వి సంక్రమణను నివారించేందుకు ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ ప్రచార పత్రిక ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన కు హెల్మెట్ , ఆటోల ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

కర్నూలు పల్లెవెలుగు క్రైమ్

హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీ లో పాల్గొన్న... జిల్లా ఎస్పీ.
ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిందే.
హెల్మెట్ ధరించడం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈకార్యక్రమం

సోమవారం కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ , ఆటోల ర్యాలీ ని కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే విధంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు హెల్మెట్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్,కలెక్టరేట్ మీదుగా సి. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మీడియాతో మాట్లాడుతూ ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా కర్నూలు ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాలు జరిగిన వీడియోలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ ధరించి ఉంటే



చనిపోకుండా బతికి బయటపడే అవకాశం ఉండేదేమో అనే విధంగా భాధితుల కుటుంబాలు చెప్పడం జరిగిందని, ఆ రోడ్డు ప్రమాదాల వీడియోలతో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ భాద్యతగా హెల్మెట్ ధరించాల్సిందేన్నారు. మొదటి సారిగా జరిమానాలు విధించకుండా హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పిస్తామన్నారు. తర్వాత కౌన్సిలింగ్ చేస్తామన్నారు. రాబోయే రోజులలో ద్విచక్ర వాహనదారులు %ఒ×%-మార్క్ ఉన్న హెల్మెట్లను ధరించాల్సిందేనన్నారు. అందరూ హెల్మెట్లు కొనుగోలు చేసి బైకులు నడిపే విధంగా, హెల్మెట్లు వినియోగించే విధంగా సమయం ఇస్తామన్నారు. సాయంత్రం వేళల్లో పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలతో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. రోడ్డు ప్రమాదాల వీడియోలను చూసి ఆ



భయంతోనైనా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లు ధరించి బైక్ లు నడిపేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గించేందుకు గట్టిగా కృషి చేస్తామన్నారు. రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు , అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపడుతున్నారన్నారు. ఈ అవగాహన ర్యాలీ లో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , సిఐలు మన్సురుద్దీన్, విక్రమసింహా, తేజా మూర్తి, చంద్రబాబునాయుడు, మధుసుధన్ రావు, పార్థసారథి, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, ట్రాఫిక్ పోలీసులు, సివిల్ , ఏఆర్ , ఆయా షోరూం యువకులు, ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం ద్వారా రైతులకు లబ్ధి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 24:

కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులు లబ్ధి పొందిన విషయాన్ని గుర్తు చేస్తూ రైతులకు ఈ విషయాన్ని చెప్పి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు కార్యకర్తలు ఉత్సాహంగా ఇంటింట ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఖరీఫ్ రబీ సీజన్లో లబ్ధి చేకూరిందని కార్యకర్తలు వివరిస్తున్నారు. బండి ఆత్మకూరు మండలంలో ఎర్రగుంట్ల,కాకనూరు భోజనం, లింగాపురం, గాలి చెన్నయ్యపాలెం ఏ కోడూరు బి కోడూరు ఈ ర్నపాడు, కడమల కాలువ పెద్దదేవలాపురం బండి ఆత్మకూర్ గ్రామాలలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించి రైతులు లబ్ధి పొందిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. పార్టీ ఇన్చార్జీలు, క్లస్టర్లు, యూనిట్లు,బూత్ కన్వీనర్లు గ్రామ అధ్యక్షులతో పాటు అధికారులు సైతం ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. లింగాపురం, జిసి పాలెం గ్రామాలలో క్లస్టర్ ఇంచార్జి చిన్న లింగారెడ్డి తోపాటు గోపాల్,రాము, శీను నాగిరెడ్డి,చంద్రపాల్ కమిటీ సభ్యులు బూత్ కన్వీనర్ మోహన్, కో బూత్ కన్వీనర్ కదిరి విజయ్,వి ఆర్ హుస్సేన్ భాష,తదితరులు ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వ కార్యక్రమాన్ని మహిళలకు వివరించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కృషి చేస్తున్నది కాబట్టి,భవిష్యత్తులో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం ఆధ్వర్యంలో సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు

ఓర్వకల్లు పల్లె వెలుగు :

ఓర్వకల్లు మండలం పొదుపు లక్ష్మి ఐక్య సంఘం వారి ఆధ్వర్యంలో సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత కృషి రత్న డాక్టర్ ఖాదర్ వలీ పాల్గొన్నారు కార్యక్రమంలో భాగంగా ఖాదర వలి మాట్లాడుతూ మనం ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ప్రకృతి సిద్ధంగా పండించిన కొర్రలు సద్దలు ఆహారంగా తీసుకోవాలని అన్నారు ప్రకృతి సిద్ధంగా పండించిన ధాన్యాలను ఆహారం తీసుకోవడం వల్ల మనం అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా బ్రతకవచ్చును ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యం బాగుంటే



చాలాకాలం బ్రతకవచ్చు మనం తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి మరియు ప్లాస్టిక్ వాడకం నిరోధించాలి ఫాస్ట్ ఫుడ్ ఆహారాన్ని నిషేధించాలి ఇలాంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల మనం అనారోగ్యాల బారిన పడతాం మన ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలి ప్రకృతిని కూడా పరిరక్షించుకోవాలి అన్నారు.పొదుపు లక్ష్మీ ఐక సంఘం అధ్యక్షురాలు విజయభారతి మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి



విద్యార్థులు పొదుపు మహిళలు మన ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ప్రకృతి సిద్ధంగా పండించినటువంటి సిరి ధాన్యాలను ఆహారంలో అలవాటులో భాగంగా చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం వల్ల అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు లక్ష్మి సంఘం అధ్యక్షురాలు విజయభారతి సభ్యులు రత్నమ్మ ,విద్యార్థులు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.



**ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని.**

మహానంది, పల్లె వెలుగు

రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతుల ఇంటింటికి తిరిగి స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతుకు ఏపీ ఎయిమ్స్ అనే ఆప్ ను ఇన్స్టాల్ చేశారు. అదేవిధంగా మసీదుపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తుందన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. మహానంది మండలంలోని గ్రామాల్లో 29వ తేదీ వరకు మీకోసం రైతన్న వారోత్సవాలు కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పంటల సాగులో చేపట్టవలసిన సూత్రాలను వివరిస్తూ, భవిష్యత్తులో చేపట్టవలసిన వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారన్నారు.రైతుల సలహాలను, సూచనలను సేకరించి ఈ సమాచారాన్ని డిసెంబర్ 3న నిర్వహించే గ్రామసభనందు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ద్వారా ప్రతి రైతు వ్యవసాయానికి, వాతావరణానికి సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 95 ఫిర్యాదులు.**

పల్లెవెలుగు కర్నూలు క్రైమ్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

1) నాకు వచ్చిన ఒక ఈ - మెయిల్ లో కర్నూలు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కి సంబంధించి ఇండిగో ఎయిర్లైన్స్ కంపెనీ లో ఉద్యోగం ఇప్పిస్తామని, ఆన్ లైన్ లో మునేష్ అనే వ్యక్తి పరిచయం చేసుకున్నాడు. సీనియర్ ఫ్లోర్ మేనేజర్ గా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఫోన్ పే స్కానర్ ద్వారా రూ.23 వేలు వేయించుకొని మోసం చేశాడని కర్నూల్, షరీన్ నగర్ కు చెందిన పుల్లయ్య ఫిర్యాదు చేశారు.



2) కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ మేరకు పొలం వేసుకున్నాము. మా నాన్న కంటి ఆపరేషన్ కొరకు మేము కర్నూలుకు వెళ్ళగా , మేము లేనిది తెలుసుకుని మాకు తెలియకుండా చిన్న సుంకన్నతో పాటు 30 మంది కలిసి వరి పంటను కోసుకొని వెళ్ళిపోయారని కోడుమూరు మండలం, లద్దగిరి గ్రామానికి చెందిన విక్రమ్ ఫిర్యాదు చేశారు.

3) కోడుమూరు కు చెందిన హనుమన్న టాటా ర్యాలీస్ కంపెనీ తరపున నకిలీ మొక్క జొన్న విత్తనాలు ఇచ్చి మోసం చేశాడని, పెట్టుబడి ఖర్చులు, ఇన్సూరెన్స్ డబ్బులు అడిగితే ఇవ్వడంలేదని న్యాయం చేయాలని తుగ్గలి మండలం, లంకాయపల్లి గ్రామం కు చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు.

4) శ్రావణ అనే వ్యక్తి కంప్యూటర్ జాబ్ ఇప్పిస్తామని చెప్పి రూ .40 వేలు తీసుకున్నాడు, ఇంతవరకు జాబ్ ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు, 3 సంవత్సరాల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎమ్మిగనూరు పట్టణం కు చెందిన సురేంద్రబాబు ఫిర్యాదు చేశారు.



5) పుల్లగుమ్మికి చెందిన వడ్డే వెంకటేశులు, వడ్డే వెంకటరాముడు కలిసి నా 100 క్వింటాళ్ల (రూ.13 లక్షల విలువ చేసే) మిరప పంటను తీసుకెళ్ళారు. ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు, డబ్బులు వారం లోపల ఇస్తామని చెప్పి , 8 నెలలు అయినా కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని క్రిష్ణగిరి మండలం, ఆగవెల్లి గ్రామం చెందిన వడ్డె గిడ్డయ్య ఫిర్యాదు చేశారు.

6) కర్నూలు మున్సిపాలిటీలో స్వీపర్ ఉద్యోగ%శీ% ఇప్పిస్తామని చెప్పి కురువ భీమన్న రూ. 30 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ బండి మెట్ట కు చెందిన వెంకటరమణ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.

ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ను పరామర్శించిన రాష్ట్ర జలవనరుల చైర్మన్ విరమల్ల ప్రకాష్ రావు వరంగల్ జిల్లా టిఆర్పి నాయకులు



**భూపాలపల్లి నవంబర్24 పల్లె వెలుగు ప్రతినిధి:**

గణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు మున్నూరుకాపు సంఘము రాష్ట్రనాయకుడు తల్లి అనారోగ్యం తో శనివారం రాత్రి మరణించాగా వారి కుటుంబాన్ని తెలంగాణా జలవనరుల చైర్మన్ విరమల్ల ప్రకాష్ రావు అదే విధంగా వరంగల్ జిల్లా టీఆర్పి అధ్యక్షుడు పెండేల సంపత్ జిల్లా నాయకులు సిరంగి రాజేశ్వర్ నర్సింగం పుప్పాల రామారావు రావు రాజు వారి కుటుంబన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# వక్ఫ్ ఆస్తుల నమోదుకు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి

**-కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కు లేఖ రాసిన సియం చంద్రబాబు**

**-కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి .నవంబరు 25 . (పల్లె వెలుగు ):**

రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల వివరాలను సెంట్రల్ పోర్టల్ లో నమోదు కోసం గడువు పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కు లేఖ వ్రాసారు.వక్ఫ్ ఆస్తి వివరాలను సెంట్రల్ పోర్టల్లో అప్లోడ్ చేయడానికి గడువు డిసెంబర్ 5వ తేది తో ముగియనున్నది.రాష్ట్రంలో దాదాపు 4,748 రిజిస్టర్డ్, 10,000 దాకా అన్ రిజిస్టర్డ్ వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని, ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 3,100 ఆస్తులకు వివరాలను



విజయవంతంగా అప్లోడ్ చేసినప్పటికీ, సాంకేతిక సమస్యలు, స్టేక్ హొల్డర్ల సమస్యల కారణంగా పురోగతికి క్షేత్రస్థాయిలో ఇబ్బందులు కలగడం జరుగుతున్నదని లేఖలో సీఎం చంద్రబాబు వివరించారు.ఆస్తుల నమోదు ప్రక్రియ వేగం పుంజుకున్నప్పటికి డిసెంబర్ 5వ తేదీ నాటికి అన్ని రిజిస్టర్డ్, రిజిస్టర్ కాని ఆస్తులకు సంబంధించిన మిగిలిన అప్లోడ్ పనిని పూర్తి చేయడం కోసం గడువు సరిపోదని వెల్లడించారు.ఈ గడువును దాటితే ఇది వక్ఫ్ ఆస్తుల చట్టపరమైన అంశాలపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వాటాదారులలో ఉందని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తుల రక్షణకు 100 శాతం చర్యల కోసం, ఖచ్చితమైన డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రస్తుత గడువును 12 నెలలు పొడిగించాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి రాసిన లేఖలో కోరారు. వక్ఫ్ ఆస్తుల రక్షణను దృష్టిలో పెట్టుకుని మరో ఏడాది పాటు గడువు పెంపు కోసం లేఖ రాసిన సీఎం చంద్రబాబుకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృతజ్ఞతలు తెలుపుతూ అమరావతిలో సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## వ్యవసాయ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**పాణ్యం నవంబర్ 24 పల్లె వెలుగు :**





రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకం రైతులకు మనో ధైర్యం ఇచ్చే పథకం అని రాష్ట్ర టిడిపి లీగల్ కార్యదర్శి లాయర్ బాబు,నెరవాడ గ్రామ టిడిపి నాయకుడు అమరసింహారెడ్డి, గోరుకల్లు గ్రామ టిడిపి నాయకుడు అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రెండు కలిపి సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతులకు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత 7000 రూపాయలు,రెండో విడత 7000 రూపాయలు నేరుగా రైతుల ఖాతాలోకి వేసి తెలుగుదేశం పార్టీ మాట నిలబెట్టుకుందన్నారు మూడో విడత రైతుల అకౌంట్లో 6,000 రూపాయలు త్వరలో ప్రభుత్వం వేస్తుందన్నారు. సోమవారం మండలంలోని తమ్మరాజు పల్లి,నెరవాడ గ్రామంలలో అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు సచివాలయం సిబ్బందితో కలసి రైతన్న మీకోసం కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తమ్మరాజు పల్లె,నెరవాడ గ్రామ సచివాలయల సిబ్బంది గ్రామాల టిడిపి నాయకులు దుబాయ్ శీను,కాకర్ల మద్దిలేటి,నారాయణరెడ్డి ,మునీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'రైతన్న మీకోసం' ఇంటింటి సర్వే

**సీఎం సందేశం లేఖ, కరపత్రం పంపిణీ**

**హొళగుంద పల్లె వెలుగు నవంబర్ 24**

సోమవారం నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకూ 'రైతన్న-మీకోసం' కార్యక్రమం కింద హౌస్ టు హౌస్ సర్వే నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఆనందం లోకదళ్, టిడిపి మండల కార్యదర్శి డాక్టర్ తిప్పయ్య అన్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ రైతుల జీవనోపాధి, ఆర్థికస్థితి, నైపుణ్యాభివృద్ధితో అంచనా వేసి, రైతుల్లో శాశ్వత మార్పు తీసుకు రావడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశాల ప్రకారం రైతుల స్థితిగతులపై ఇంటింటా సర్వే చేస్తున్నామన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి రైతుతో మాట్లాడడం కోసం ఏడు రోజుల పాటు హౌస్ టు హౌస్ సర్వే చేయనున్నట్టు చెప్పారు. నీటిభద్రత, డిమాండ్ ఆధారిత వ్యవ సాయం, వ్యవసాయ పద్ధతుల్లో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాల పట్ల రైతులకు అవగాహన కల్గించనున్నట్టు చెప్పారు. ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు రైతుల ఇళ్లకు అధికారుల బృందాలు వెళతాయని, ఈనెల 30 నుంచి



డిసెంబర్ 2 వరకూ డేటా సేకరించి విశ్లేషిస్తా రన్నారు. వచ్చేనెల 3వ తేదీన ఈ డేటా ఆధా రంగా 2026-27 సంవత్సరానికి సంబం?ధించిన కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేస్తామని, దాన్ని ప్రతీ రైతు సేవా కేంద్రంలోనూ కార్యశాల నిర్వ హించనున్నట్టు చెప్పారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రం ద్వారా నిర్వహించే ఈ ప్రచారం లో ఆర్ఎస్కే సహాయకులు, పశుసంవర్ధక, గ్రామ రెవెన్యూ అధి కారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసి స్టెంట్లు, ప్రగతిశీల రైతులు, ప్రాథమిక వ్యవసా య కమిటీలు, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు భాగ స్వాములవుతారని తెలిపారు. ఈ సర్వే కోసం ప్రతీ మూడు కుటుంబాలను ఒక క్లస్టర్గా విభ జించి, ఒక అధికార



బృందం రోజుకు 30 క్లస్ట ర్లు అంటే 90 ఇళ్లు సందర్శిస్తారన్నారు. ఒక్కో బృందం మొత్తం 540 కుటుంబాల వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ సమయంలో సీఎం సందేశం లేఖ, కరపత్రం కూడా రైతులకు అందజేస్తారన్నారు. ఏపీఏఐఎంఎస్ యాప్ విని యోగంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నా రు. ఇంటింట ప్రచారంలో రైతుల నుంచి సేక రించిన సూచనలు, ఫిర్యాదులను ప్రణాళిక తయారుచేసి 3న ఆర్ఎస్కే స్థాయిలో వర్కు షాప్ నిర్వహించనున్నట్టు వారు వివరించారు. అనంతరం

సీఎం సందేశం లేఖ, కరపత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఏఈఓ విరుపాక్షి, ఆర్ ఎస్ కె సిబ్బంది, కూటమి నాయకులు ఎర్రి స్వామి, పంపాపతి , దుర్గయ్య, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యూటీ పరిమితి పెంపు

**-రూ. 20 లక్షల నుండి 25 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ**

అమరావతి . నవంబరు 25
. (పల్లె వెలుగు ):




భారత ప్రభుత్వపు కేంద్ర న్యాయశాఖ లేఖను అనుసరించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులకు గ్రాట్యూటీ పరిమితిని పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2014 నుండి గ్రాట్యూటీ మొత్తాన్ని రూ. 20 లక్షలు నుండి రూ. 25 లక్షలుకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

## ఈనెల 24 నుండి 29 వరకురైతన్న మీకోసం



**దొర్నిపాడునవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్:**

దొర్నిపాడు మండలం లోని అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమము ఈ నెల 24 నుంచి 29 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రమీల తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం పరిధి లో గల ప్రభుత్వ కార్యాలయాలు వ్యవసాయ,పశుసంవర్ధక, రెవెన్యూ, ఇంజనీరింగ్, విద్యుత్ సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు ప్రతి కుటుంబాన్ని కలిసివారి నుంచి డేటా స్వీకరించడం జరుగుతుంది అన్నారు,డిసెంబర్ 3 న రబీ 2025-26 ,ఖరీఫ్ 2026రబీ 2026-27కార్యాచరణ ప్రణాళికలు తయారీ కి వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో కార్యాచరణ అమలు అన్నారుఈ కార్యక్రమం లో భాగంగా దొర్నిపాడు మండలం లోని అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. ఇందులో భాగంగా దొర్నిపాడు మండలం గుండుపాపల గ్రామంలో కోయిలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు %చీ%.సుధాకర్ దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారి %ఎ%. ప్రమీల గుండుపాపల గ్రామ సర్పంచ్ %జీ%.వెంకటేశ్వర్లు పశువైద్యాధికారి %ణతీ%.శ్రీనివాస్ రెడ్డి,గ్రామ రెవెన్యూ అధికారి మురళీకృష్ణ,గ్రామ ఉద్యాన సహాయకులు దస్తగిరమ్మ రైతులుమండల పరిషత్ అభివృద్ధి అధికారి సావిత్రి ,విస్తరణ అధికారి పంచాయత్ రాజ్ శివ, గ్రామ రెవెన్యూ అధికారి నాగేష్ , సావిత్రి వెటర్నరీ అసిస్టెంట్ అన్వర్ భాష , గ్రామ వ్యవసాయ సహాయకులు మల్లికార్జున, భావన పాల్గొన్నారు.

## ఆలూరులో టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు బిగ్ షాక్



చిప్పగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నుంచి 15 కుటుంబాలు
కాజీపురం గ్రామం నుండి టిడిపి పార్టీకి చెందిన 20 కుటుంబాలు
కమ్మ సామాజికవర్గం 30 కుటుంబాలు వైఎస్ఆర్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు
పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి

హొళగుంద పల్లె వెలుగు నవంబర్ 24

ఆలూరు నియోజకవర్గంలో హాలహర్వి మండలానికి చెందిన కమ్మ సామాజికవర్గం నుంచి 30 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు

సోమవారం చిప్పగిరి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి వైసిపి లోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి, కాంగ్రెస్ పార్టీల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని గుర్తించి టిడిపి, కాంగ్రెస్ నుంచి వచ్చిన వారందరిని వైయస్సార్సీపిలోకి సాదరంగా ఆహ్వానిస్తామన్నారు.

పార్టీలో చేరిన వారికి సంపూర్ణ సహకారం అందించి వారి గ్రామాల అభివృద్ధికి అన్ని విదాల సహకరించడంతోపాటు వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి నవంబర్ 24 పల్లె వెలుగు ప్రతినిధి:**

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు యజమానులను చేయడం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను ఇస్తున్నట్లు తెలిపారు.







సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు..

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 2,88,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అనంతరం కర్కపల్లి గ్రామంలో రూ. 50 లక్షలతో కర్కపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు నుండి సబ్బిడికుంట వరకు, రూ. 50 లక్షలతో కర్కపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు నుండి మామిళ్ళ గడ్డ వరకు నూతనంగా నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో మేకల మండి చుట్టూ రూ. 30 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ మరియు రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభించారు. అదేవిధంగా, రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

# ఆలూరు తాలూకా మాదాసి/మాదారి కురువ సంఘం ఆదర్శం..!!

**హొళగుంద పల్లె వెలుగు నవంబర్ 24**

ఆలూరు మండలం పెద్ద హొతూరు గ్రామానికి చెందిన వడ్డే జయరామ్ కుటుంబానికి చేదు మృతి అనంతరం ఆధారంగా నిలుస్తూ ఆలూరు తాలూకా మదాసి, మదారి కురువ సంఘ నాయకులు హృదయపూర్వక మానవీయత చూపారు. సంఘం తరఫున 10,100 రూపాయలు విరాళం జయరాం మిత్రబృందానికి అందజేసి, కుటుంబానికి అండగా నిలిచారు.

ఈ దాతృత్వానికి జయరామ్ కుటుంబ సభ్యుల తరఫున నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.మీ మంచితనం అమూల్యం%శొ% మీ దాతృత్వం మా హృదయాల్లో చిరస్థాయి.



ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ మోహన్,సంఘం గౌరవ అధ్యక్షుడు రంగన్న,తాలూకా కన్వీనర్ కౌడికే రాజు, ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య,తాలూకా ఉపాధ్యక్షుడు బసవరాజు, తాలూకా కార్యదర్శి కురువల్లి రమేష్, సంఘం సోషల్ మీడియా నాయకుడు లింగమూర్తి, హొలగుంద మండల అధ్యక్షుడు పంపాపతి, మండలం ఉపాధ్యక్షుడు బసవ.ఆలూరు మండల ఉపాధ్యక్షుడు బెలగంటి కురువ హనుమప్ప, సంఘం మండల కార్యదర్శి చిన్న హొతూరు మధు,రాజు, చాగప్పపాల్గొన్నారు..

# ప్రభుత్వపథకాలను సద్వినియోగ పరుచుకోవాలన్న మండల వ్యవసాయ అధికారి.

**సి బెళగల్ పల్లెవెలుగు నవంబర్ 24**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కార్యక్రమంలో రైతన్నా మీకోసంఅనే కార్యక్రమాన్ని అన్నదాతలకు ప్రతి ఇంటింటికి చేరాలని ఉద్దేశంతో వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను రైతులకు, ప్రజలకు చేరవేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుని చేసేందుకు కొన్ని విప్లవాత్మక కార్యాచరణ విధానాలను రైతులకు అందజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి. బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో ఈరోజు నుంచి రైతన్నా మీ కోసం ప్రారంభమవుతున్నట్లు తెలియజేశారు. కావున ప్రతి రైతు తప్పనిసరిగా ఈ సర్వేలో పాల్గొని రైతుకు సంబంధించినటువంటి అన్ని పథకాలను సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతి ఎకరాకు త్రాగు నీరు, సాగునీరు అందించే దిశగా అడుగులు వేస్తూ, నీటి భద్రత విషయంలో ప్రతి రైతు సూక్ష్మ రూపంలో, స్పింక్లర్లు, డ్రిప్పుల ద్వారా పంటలు పండిస్తూ





తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని పెంపొందించే దిశగా సాగాలని తెలుపుతూ, అదేవిధంగా అన్నదాతలు సాగు చేసే పద్ధతులలో ఎక్కువగా డిమాండ్ పై ఆధారపడే పంటలను పండించినట్లయితే రైతు ముందుకు వెళ్తారని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతంలో రైతు సాగు చేస్తున్న విధానానికి సాంకేతికత తోడైనప్పుడు నిర్ణీత సమయంలో ఎక్కువ టెక్నాలజీని ఉపయోగించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి, రైతులు ఉత్పాదకత పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుపుతూ, అదేవిధంగా ప్రభుత్వము వ్యవసాయ రైతులకు వ్యక్తిగత పనిముట్ల యంత్రాల సరఫరా చేస్తుంది. అదేవిధంగా కిసాన్ డ్రోన్ సేవలు కూడా అందిస్తుంది. రైతుల పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని దీని కోసం ప్రభుత్వం రైతులకు తెలియజేస్తూ,ఈ విధంగా ప్రభుత్వం నుంచి మద్దతు ధర పత్తి కొనుగోలు కేంద్రాలను మరియు రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ నిధులను రెండు విడుతలుగా అందించిందని, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందిస్తుంది అని తెలియజేస్తూ, ప్రభుత్వం సంక్షోభం నుంచి సంక్షేమ దిశగా సూపర్ సిక్స్ హామీల్లో రైతులకు ప్రతి హామీని అమల్లోకి తీర్చేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వంటి పథకాలు సంక్షేమ పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తుందని రైతులకు తెలియజేశారు. కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# మఠం భూములను మింగాలనుకున్న మాంత్రికులు

అన్యాక్రాంతమైన చౌకీమటం భూములపై విచారణ చేయాలి.
అవకతవకలకు పాల్పడిన అధికారులపై
కఠిన చర్యలు తీసుకోవాలి.
బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు.

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 24:


ఆదోని పట్టణంలోని చౌకి మఠం భూములు అన్యక్రాంతానికి గురైనటువంటి భూములపై విచారణ జరిపి, అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ ఫిర్యాదు ఆదోని చౌకి మఠము ఎండోమెంట్ మరియు ప్రొహి బిటెడ్ ప్రాపర్టీ వై.యం.కే స్కూల్ మైదానం నందు సర్వే నంబర్ 26 ఎ,నందు 1.67 ఎకరాల భూమిని అన్యాక్రాంతానికి గురై రిజిస్టర్ చేసుకుని ప్లాట్స్ వేసినటువంటి వారిపై విచారణ జరిపి అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి సబ్ కలెక్టర్ కొండయ్య కు బీసీ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ



కార్యక్రమంలో మల్లికార్జునగౌడ్, దస్తగిరి నాయుడు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మరియు అడ్వకేట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వెబ్సైట్లు పేరుతో మోసపోతున్న భక్తులు

**పల్లె వెలుగు శ్రీశైలం**




నంద్యాల జిల్లా శ్రీశైలం ఆలయం పేరిట రోజు కొకటి పుట్టుకొస్తున్న నకిలీ వెబ్సైట్లు. నకిలీ వెబ్సైట్ల బా రిన పడి మోసపోతున్న భక్తులు శ్రీశైలంలో వసతి గృహాల కోసం టికెట్ల కో సం శ్రీశైల దేవస్థానం ఆన్లైన్ విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఇదే అదనుగా తీసుకొని నకిలీ వెబ్సైట్లో ద్వారా డబ్బులు దండుకుంటున్నారు కొంతమంది కేటుగాళ్లు గత కొద్ది రోజుల క్రితం మల్లికార్జున సదన్ అనే వెబ్సైట్లో మోసపోయాడు మహారాష్ట్రకు చెందిన భక్తుడు అదేవిధంగా నల్గొండకు చెందిన ఒక భక్తుడు, నార్త్ ఇండియాకు చెందిన ఒక భక్తుడు ఈనెల 20వ తారీఖున నకిలీ వెబ్సైట్ ద్వారా మోసపోవడంతో బెంగళూరుకు చెందిన ఆర్మీ ఆఫీసర్ హరిత హోటల్ అనే ఫేక్ వెబ్సైట్ ద్వారా మోసపోవడంతో బెంబేలెత్తుతున్నారు నకిలీ వెబ్సైట్లో బాధితులను స్వయంగా కలిసి విషయాలు తెలుసుకున్న బిజెపి శ్రీశైల మండల అధ్యక్షులు చదువుల శ్రీను నకిలీ వెబ్సైట్లపై సంబంధించి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని లేకపోతే నకిలీ వెబ్సైట్లో ద్వారా మోసపోయే భక్తులు ఎక్కువైపోతారు. స్థానిక ఆలయాధికారులకు విన్నవించుకున్నారు.

# అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌యస్) లో వస్తున్న అర్జీల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్‌యస్‌కి 23 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి క్రిష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్‌ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్‌ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీల్లో కొన్ని..1. జొహరపురం రామ్ నగర్ నందు రహదారి అధ్వానంగా తయారైందని, సిసి రహదారి నిర్మించాలని స్థానికులు కే.చంద్రశేఖర్ అర్జీ ఇచ్చారు. 2. రాజా నగర్ నందు పబ్లిక్ తాగునీటి కొళాయి కనెక్షన్ పునరుద్ధరణ చేయాలని స్థానికులు హబీబ్ బాష కోరారు. 3. బాలాజీ నగర్ నందు టెండర్ ప్రక్రియ పూర్తి అయిన రహదారి పనులను చేపట్టాలని స్థానికులు అబ్రహం లింకన్, చంద్రశేఖర్, మధుసూదన్, తదితరులు విన్నవించారు. 4. 27వ వార్డు కృష్ణ నగర్ డ్రైనేజీ కాలువ విస్తరించాలని స్థానికులు లక్ష్మయ్య, అక్బర్ బాష, సుధాకర్ రెడ్డి, తదితరులు కోరారు. 5. ముజఫర్ నగర్ నందు సచివాలయాలను ఖాళీ చేసి కమ్యూనిటీ హాల్‌గా వాడుకొనుటకు అవకాశం ఇవ్వాలని సిపిఎం నాయకులు సుధాకర్, లక్ష్మయ్య, తదితరులు విన్నవించారు.

# రైతుల సంక్షేమానికి కూటమి కృషి ఎంపీ బస్తిపాటి నాగరాజు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భంగా రైతుల ఇంటింటికి వెళ్లి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి వివరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు...కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా అనేక కార్యక్రమాలు చేపడుతూ రైతు ప్రభుత్వంగా మారిందన్నారు...ఈ కార్యక్రమంలో గ్రామం పంచాయతీ సెక్రటరీ గోవర్ధన్, గ్రామం టీడీపీ అధ్యక్షుడు వడ్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు..

# పంచ సూత్రాలతో వ్యవసాయంలో పెనుమార్పులు

## సాగును లాభసాటిగా మార్చడమే కూటమి సర్కార్ లక్ష్యం

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న – మీకోసం' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానంగా ఐదు అంశాల (పంచ సూత్రాలు) ఆధారంగా సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి 29 వరకు జరిగే ఈ కార్యక్రమంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలపై రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు



వివరించారు. అన్నదాతలకు ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగ శేషాచలరెడ్డి, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సొసైటీ చైర్మన్లు ఉలిందకొండ ఈవి రమణ, పర్ల శేఖర్, తడకనపల్లి సర్పంచ్ సహరాబి, చిన్నటేకూరు నాయకులు రామాంజనేయులు, శేషగిరి, రాజశేఖర్, అశోక్, సచివాలయ ఉద్యోగులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతిక లోపాలతో 44 వేల మందికి దూరమైన 'తల్లికి వందనం'

## -ఆర్టీఈ విద్యార్థులపై ఎఫెక్ట్.. ఆందోళనలో తల్లిదండ్రులు

## -ఒక్కరికి సీటొస్తే.. అందరికీ పథకం కట్

## -మంత్రి టి.జి.భరత్‌కు ఆర్టీఈ పేరెంట్స్ సమితి వినతి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) 12(1)(సి) కింద ప్రైవేట్ పాఠశాలల్లో సీట్లు పొందిన విద్యార్థుల కుటుంబాలకు 'తల్లికి వందనం' పథకం వర్తించకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీఈ పేరెంట్స్ సమితి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 44 వేల మంది విద్యార్థులు ఈ సమస్య కారణంగా నష్టపోతున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలు సమస్య ఇదీ: ప్రస్తుతం విద్యాశాఖ అనుసరిస్తున్న విధానం వల్ల ఒక కుటుంబంలో ఒక విద్యార్థి ఆర్టీఈ ద్వారా సీటు పొందితే, ఆ కుటుంబంలోని మిగిలిన పిల్లలందరినీ కూడా ఆర్టీఈ విద్యార్థులుగానే సిస్టమ్ పరిగణిస్తోంది. ఉదాహరణకు, ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు పూర్తి ఫీజులు చెల్లించి చదువుతున్నప్పటికీ, మూడో కుమారుడికి ఆర్టీఈ సీటు వస్తే, ఆ కుటుంబం మొత్తానికి 'తల్లికి వందనం' పథకాన్ని నిలిపివేస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, అర్హత ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో పేదలకు అన్యాయం జరుగుతోందని సమితి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. **దూర ప్రాంత పాఠశాలల కేటాయింపుతో చిక్కులు:** మరోవైపు, కొంతమంది విద్యార్థులకు నివాసానికి దూరంగా ఉన్న పాఠశాలల్లో ఆర్టీఈ కింద సీట్లు కేటాయించారు. చిన్న పిల్లలు అంత దూరం వెళ్లలేక స్థానికంగా ఉన్న వేరే పాఠశాలల్లో సొంత డబ్బులతో చేరారు. అయితే, వీరు ఆర్టీఈ సీటును తిరస్కరించినప్పటికీ, ఆన్‌లైన్ రికార్డుల్లో మాత్రం వారికి సీటు ఉన్నట్లుగానే చూపిస్తుండటంతో వీరికి కూడా 'తల్లికి వందనం' వర్తించడం లేదు. **పెండింగ్ నిధులు విడుదల చేయాలి:** 2020 నుంచి ఆర్టీఈకి సంబంధించిన నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని సమితి ప్రతినిధులు కోరారు. 44 వేల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని మంత్రి భరత్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఈ జిల్లా అధ్యక్షులు చామకూర వీరప్ప, నాయకులు ఎస్.ప్రసాద్, పి.ఖాదర్, యు.నాగేశ్, సుధీర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జి.జి.హెచ్ లో పేపర్ లెస్ సేవల కు ఏర్పాటు చేయండి

## వైద్య పరీక్షలు, మందుల కోరకు రోగులను బయటకు పంపరాదు

## రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలి

## పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేపర్ లెస్ సేవలు అందుబాటులోకి తీసుకొని రావాలని , రోగులకు పరీక్షలు మరియు మందులకు బయటకు రెఫర్ చేయరాదని వారికి ఉత్తమ వైద్య సేవలు అందించాలని మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కర్నూలు సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మెడికల్ కాలేజ్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నెక్స్ట్ జెన్ సాఫ్ట్వేర్ ను వినియోగించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలు పేపర్ లెస్ గా వైద్య సేవలు అందించే చర్యలు తీసుకోవాలని , అందుకు అవసరమైన కంప్యూటర్లు , ప్రింటర్లు , నైపుణ్యం సమకూర్చుకోవడానికి మరియు సాఫ్ట్వేర్ పై అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని ఎన్.ఐ.సి డి.ఐ.ఓ ప్రవీణ్ రెడ్డి ని మంత్రి ఆదేశించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ రోగులకు అన్ని పరీక్షలు , మందులు ఆసుపత్రిలోనే ఏర్పాటు చేయాలని వాటి కొరకు రోగులను బయటకు పంపే చర్యలు ఉండరాదని , రోగులకు ఉత్తమ వైద్య సేవలు పూర్తిగా అందే చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విదేశాల్లో ఉన్న కర్నూలు కాలేజ్ లో చదివిన డాక్టర్లు 50 కోట్ల రూపాయలు వెచ్చించి నాలెడ్జ్ సెంటర్ ను స్థాపించడానికి ముందుకు వచ్చారని వారికి అనుకూలమైన ప్రదేశం లో స్థలాన్ని కేటాయించాలని అందుకు గాను మెడికల్ కాలేజీ యాజమాన్యం , సిబ్బంది మరియు విద్యార్థులు పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు. వేల మందికి వైద్య సేవలు అందిస్తున్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ఎలక్ట్రికల్ ఇంజనీర్ ను కేటాయించవలసిందిగా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ ప్రదీప్ కుమార్ ను మంత్రి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు జనరేటర్లు ఆటోమేటిగ్గా పనిచేసి విద్యుత్ అందించే చర్యలు సమర్ధవంతంగా ఉండే చర్యలు తీసుకుంటూ ఉండాలని ఆదేశించారు. ఐసీయూలో ఉన్న ఎయిర్ కండిషన్ యూనిట్ల వివరాలు వాటి మెయింటినెన్స్ విషయాలు , ఆసుపత్రికి కావలసిన కంప్యూటర్లు , ప్రింటర్లు , కంటి ఆసుపత్రికి కావలసిన ఓటీఎస్ మిషిన్ , క్యాన్సర్ ఆసుపత్రికి రావలసిన 20 కోట్ల రూపాయల బడ్జెట్ , పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా రోగుల సహాయకులకు నిర్మించ తలపెట్టిన విశ్రాంతి భవనం , అనస్తీషియా వర్క్ స్టేషన్ల ఏర్పాటు , రోస్టర్ పాయింట్ ల ప్రకారం చేస్తున్న నియామకాల విషయాలు నివేదిక రూపంలో సమర్పించవలసిందిగా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ని ఆదేశించారు. సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు సర్వ జన ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న వెహికల్ పార్కింగ్ , సీసీటీవీ కెమెరాలు , ఆక్సిజన్ సప్లై పైపులు ఏర్పాటు , ఆసుపత్రిలో జంగిల్ క్లియరెన్స్ పనులు , 50 పడకల క్రిటికల్ కేర్ వార్డ్ పనుల గురించి మంత్రికి వివరించారు. రెండు డయాలసిస్ మిషన్లు ఆసుపత్రికి వచ్చాయని , అన్న క్యాంటీన్ పరిశుభ్రంగా సజావుగా నడుస్తున్నదని , ఆర్వో ప్లాంట్లు పనిచేస్తున్నవని , జంతువులు రాకుండా సరైన చర్యలు తీసుకుంటున్నామని మొదలగు విషయాలు మంత్రికి తెలియజేశారు. ఈ సమావేశానికి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ , ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, క్యాన్సర్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రకాష్ , ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , రఘునాథ్ రెడ్డి , జగదీష్ , ప్రదీప్ , ఏపీఎంఐడిసి సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు

# వైద్యుల సలహా లేకుండా మందులు వాడొద్దు

**విచ్చలవిడి వాడకంతో ప్రమాదకరంగా 'రెసిస్టెన్స్'**

**కర్నూలు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు**

**ఘనంగా ముగిసిన యాంటీ మైక్రోబియల్ వారోత్సవాలు**




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వైద్యుల పర్యవేక్షణ లేకుండా యాంటీ బయాటిక్స్, ఇతర మందులను విచ్చలవిడిగా వాడితే భవిష్యత్తులో అవి పని చేయకుండా పోయే ప్రమాదం ఉందని (రెసిస్టెన్స్) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ, సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాల (నవంబర్ 18-24) ముగింపు సందర్భంగా శనివారం కర్నూలు మెడికల్ కాలేజీ మైక్రోబయాలజీ విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాలేజీ నుంచి ఆసుపత్రి వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. యాంటీ బ్యాక్టీరియల్, వైరల్, ఫంగల్, పారసైట్ మందులను పూర్తిగా డాక్టర్ల పర్యవేక్షణలోనే వాడాలన్నారు. వారు నిర్దేశించిన మోతాదులో, సూచించిన సమయం వరకే మందులు వేసుకోవాలని సూచించారు. సొంత వైద్యంతో మందులు వాడితే వాటికి నిరోధకత ఏర్పడి, అత్యవసర సమయాల్లో చికిత్స చేయడం వైద్యులకు కష్టంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జంతువులు, ఆహార ఉత్పత్తుల విషయంలో కూడా మందులను విచ్చలవిడిగా వాడుతున్నారని, దీనివల్ల పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతోందన్నారు. వారం రోజులుగా అవగాహన: మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ రేణుకాదేవి మాట్లాడుతూ.. ఈ వారోత్సవాల సందర్భంగా సెమినార్లు, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, ఎలక్యూషన్ వంటి పోటీలతో పాటు, సోషల్ మీడియా ద్వారా అవగాహన రీల్స్ రూపొందించినట్లు తెలిపారు. ర్యాలీలో విద్యార్థులు లేత నీలిరంగు బెలూన్లు ధరించి, "వైద్యుల సలహా లేనిదే మందులు వాడవద్దు" అంటూ నినాదాలు చేశారు. పాల్గొన్నవారు: కార్యక్రమంలో ఎండోక్రైనాలజీ హెచ్ఓడీ డాక్టర్ శ్రీనివాసులు, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ శివబాల, డాక్టర్ అరుణ (ఎన్ఎస్ఎస్ అధికారి), నెఫ్రాలజీ వైద్యులు డాక్టర్ వెంకటప్పకిరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, మైక్రో బయాలజీ, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వ సాధనలో అందరూ భాగస్వాములు కావాలి

**- 'నయీ చేతన 4.0' పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ సిరి**

**- నేటి నుంచి నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

సమాజంలో లింగ సమానత్వాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 'జెండర్ సమానత్వం'పై రూపొందించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 23 వరకు "నయీ చేతన 4.0 %-% మార్పు కోసం ముందడుగు" పేరుతో జాతీయ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లింగ వివక్ష, మహిళలపై హింసను అరికట్టడం, ఆర్థిక సాధికారత సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. వికసిత గ్రామీణ భారత్ దిశగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమాఖ్యలు ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. నవంబర్ 25న (మంగళవారం) న్యూఢిల్లీ నుంచి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్చువల్ విధానంలో ఈ ప్రచారాన్ని ప్రారంభిస్తారని, దీనికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సంఘ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సీరియస్‌గా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పిజిఆర్ఎస్ అర్జీలను సీరియస్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. అధికారులందరూ పిజిఆర్ఎస్ లో ప్రతి రోజు లాగిన్ అయి ఎట్ టూ వ్యూ అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలన్నారు..వచ్చిన వెంటనే అర్జీలను చూస్తే, రెవెన్యూ అర్జీల లాంటి వాటికి నోటీసులు ఇచ్చే టైమ్ ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఇంప్రాపర్ రెడ్రెస్సల్, ఎండార్స్మెంట్ లు సరిగా ఇవ్వకపోవడం, రీ ఓపెన్ అయిన కేసులకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో ఉన్న కింది స్థాయి అధికారులకు మెమో లు జారీ చేసి, సంబంధిత మెమో లను వాట్సప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. 10 రోజులకు ఒకసారి వివిధ శాఖల హెచ్ ఓ డి లు వారి కింది స్థాయి సిబ్బందితో పిజిఆర్ఎస్ అంశం పై ట్రైనింగ్ లు నిర్వహించాలని, ఆ ఫోటోలను గ్రూప్ లో కూడా పోస్ట్ చేయాలన్నారు.. అదే విధంగా ప్రతి రోజు కొంతమంది అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు.. అర్జీలు గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలని, రీ ఓపెన్ కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ కి సంబంధించి అన్ని ఆసుపత్రులలో జిల్లాలో ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలన్నారు.. టోల్ ఫ్రీ ద్వారా ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.. పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో క వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ముఖ్యంగా రోడ్లు, పారిశుధ్యం, త్రాగు నీరు, మున్సిపాల్టీ లలో సమస్యలకు సంబంధించి పత్రికల్లో ఎక్కువగా వార్తలు వస్తున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒకే సమస్యపై అర్జీదారులు పలుమార్లు తిరగకుండా సమస్యను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎస్.ఎస్. ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ చెరువులను ఆర్డీవోలు తనిఖీ చేసి మరమ్మతులు ఉంటే, 10 రోజులలోపు మరమ్మతులు పనులు పూర్తి చేసి, డిసెంబర్.లో ట్యాంక్ లు, చెరువులు నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, మండలాల్లో రక్షిత పథకాల నుండి త్రాగు నీరు అందరికీ సమానంగా, సక్రమంగా పంపిణీ చేసేలా మండల లెవెల్ స్థాయిలో సమావేశం నిర్వహించి, అందరికీ తాగు నీరు అందేలా కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ, డి పి ఓ లను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# నంద్యాల ఐఎంఏకు పురస్కారాలు

**రాజంపేటలో జరిగిన 67వ ఐఎంఏ రాష్ట్ర సదస్సులో జాతీయ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బానుశాలి చేతుల మీదుగా పురస్కారం అందుచేత**

**నంద్యాల ఐఎంఏ కు ఉత్తమ శాఖ పురస్కారం**

**ఉత్తమ అధ్యక్షుడిగా డాక్టర్ మధుసూదనరావు**

**నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి ఉత్తమ సామాజిక సేవల పురస్కారం**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల ఐ.ఎం.ఏ. గత సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాలకు రాజంపేటలో జరిగిన 67వ ఆంధ్ర ప్రదేశ్ ఐఎంఏ రాష్ట్ర సదస్సులో ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బానుశాలి నాలుగు పురస్కారాలు అందజేశారు. మీడియం బ్రాంచ్ విభాగంలో నంద్యాల ఐఎంఏ కు ఉత్తమ శాఖ పురస్కారం, ఉత్తమ అధ్యక్షులుగా డాక్టర్ మధుసూదన రావు, ఉత్తమ సామాజిక సేవల పురస్కారం నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి దక్కింది. ఐఎంఏ ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక ఈ పురస్కారాలను గత సంవత్సర కాలంగా నంద్యాల ఐఎంఏ అధ్యక్షులుగా పనిచేసిన డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వినోద్ కుమార్ లు కలిసి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ , డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో నంద్యాల ఐఎంఏ ద్వారా సామాజిక సేవలు, నిరంతర వైద్య విద్యా సదస్సులు, విద్యార్థి అవగాహన సదస్సులు, కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు మొత్తం 146 కార్యక్రమాలు నిర్వహించామని వాటికి రాష్ట్ర ఐ ఎం ఎ గుర్తించి ఈ పురస్కారాలకు అవార్డ్స్ కమిటీ ఎంపిక చేసిందని అన్నారు. భవిష్యత్తులో కూడా నంద్యాల ఐఎంఏ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పురస్కారాలు అందుకున్న వారిని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు తదితరులు అభినందనలు తెలిపారు.

# వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం అండ

**మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**" రైతన్నా - మీకోసం" పంచ సూత్రాలపై ఇంటింటికి తిరిగి రైతులకు అవగాహన కల్పించిన మంత్రి ఫరూక్**





**పల్లె వెలుగు నంద్యాల**

నంద్యాల మండలం, పోలూరు గ్రామంలో సోమవారం రోజున వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "రైతన్నా - మీకోసం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రామంలోని రైతుల ఇంటింటికి స్వయంగా తిరిగి 'రైతన్నా-మీకోసం' పాంప్లెట్‌లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అండగా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి, వాటి ప్రయోజనాల గురించి ఆయన రైతులను అడిగి తెలుసుకుంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... "కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని . చంద్రన్న నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం" అని తెలిపారు. 'రైతన్నా-మీకోసం' కార్యక్రమాన్ని ఈ నెల నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో కూటమి సర్కార్ పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.

**రైతన్నా-మీకోసం పంచ సూత్రాలు:** -నీటి భద్రత - డిమాండ్ ఆధారిత పంటలు -అగ్రిటెక్ (AgriTech)- ఫుడ్ ప్రాసెసింగ్- ప్రభుత్వాల మద్దతు. ఈ పంచ సూత్రాల ద్వారా వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి, అన్నదాతలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, పైరెడ్డి జోజీరెడ్డి, జయచంద్రరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, అర్ఫాత్ బాషా, మోదీన్, మదర్ సా, వడ్ల అర్షద్ బాషా,చంద్ బాషా,పెద్ద గుండాలు,భూపాల్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఇతర అనుబంధ శాఖల సిబ్బంది, స్థానిక నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రీఓపెన్ దరఖాస్తులను నాణ్యతతో క్లియర్ చేయండి

### ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 220 దరఖాస్తులు

### కలెక్టర్ రాజకుమారి గణియా



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీఓపెన్ అయిన 479 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ఎంతో దూరం నుండి అర్జీదారులు మన దగ్గరికి వస్తారని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ లు స్పష్టంగా, నాణ్యంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. బియాండ్ ఎసిఎ లో వున్న 5 దరఖాస్తులు, ఇంకా చూసుకోని దరఖాస్తులు 63 ఉన్నాయని... ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే విఐపి గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలానికి చెందిన కే. రమేష్ తనకు ప్రస్తుతం రూ. 6,000 పెన్షన్ వస్తోంది. నేను పూర్తిగా వికలాంగుడిని, మంచానికే పరిమితమై ఉన్నాను. కాబట్టి నాకు అందుతున్న పెన్షన్‌ను రూ. 15,000కు పెంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు. నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, కలచర్ల గ్రామానికి చెందిన యు. చిరంజీవి తనకున్న పొలం "సర్వే నెంబర్ 55/2లోని నా 1.60 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. కాబట్టి సంబంధిత భూభాగాన్ని సర్వే చేసి ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కి అర్జీ సమర్పించారు. నంద్యాల జిల్లా, పాములపాడు మండలం, గంగాధర నెల్లూరు గ్రామానికి చెందిన పువ్వాడ ఉమామహేశ్వరి తనకున్న సర్వే నెంబర్ 142/1లో నాకు చెందిన 5 ఎకరాల భూస్వామ్యాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కి అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శనిగరపు రాజేందర్



**భూపాలపల్లి నవంబర్ 24 పల్లె వెలుగు ప్రతినిధి:**

ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఘనపురం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శనిగరపు రాజేందర్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతీ కోసం కృషి చేసిన భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరపాలని ప్రపంచ జ్ఞాని భారతరత్న ఆధునిక భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పార్టీలకు అతీతంగా సంఘాలకు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు యువత వారు కల్పించిన స్వేచ్ఛ హక్కులను గుర్తు చేసుకుంటూ ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్ సైదులు కామెడీ సినీ నటులు ఇంజపెల్లి శ్రీనివాస్ డిఎస్పి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మేకల ఓంకార్ మండల నాయకులు చిలువేరు ఉదయకర్ ఇంజపెల్లి రవికుమార్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పొరుగు-ఆదర్శ సమాజం

**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

నేడు సమాజం అయినా, వ్యక్తి సముదాయమైన సువిశాల ప్రపంచంలో అలా ఇమిడి పోతున్నాయి. సాంకేతిక విప్లవాత్మక మార్పులు తద్వారా ఉనికిలోకి వచ్చిన యంత్ర పనిముట్లు మానవుడి వీక్షణలో కాలాన్ని గమ్యాన్ని చాలా సన్నిహితంగా చేసాయి. కొత్తగా వెలుస్తున్న కాలనీలు, బహుళ అంతస్తుల భవనాలు మనిషి జీవితాన్ని అవసరానికి మించి సౌకర్యాలతో ఓవైపు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే మరోవైపు చేతిలో ఇమిడే సెల్ ఫోనులు రోజు మూడు నుంచి పదమూడు గంటలు మానవ మస్తిష్కాన్ని కట్టిపడేస్తున్నాయి. ఈ పరంపరలో దినదినాభివృద్ధి చెందుతున్న సంస్కృతి ఇంటిలో కనిపించని దూరాన్ని పెంచుతుంటే ఇరుగూ పొరుగూ మధ్య సంబంధాలు మరింత కుచించుకునిపోయేలా చేస్తున్నాయి. ఓ వైపూ సామాజిక వ్యత్యాసాలు స్థాయి, హోదా ఈ దూరాన్ని పెంచుతుంటే మరోవైపు మనసుకు కప్పేసె వ్యసనాలు మానవుడి విశాల జీవితాన్ని, సంఘం జీవితాన్ని బంధించి వేస్తున్నాయి. కొన్ని వీధుల్లో, భవన సముదాయాల్లో ఏళ్ళు గడిచినా పొరుగున ఎవరున్నారో తెలియని వైనం. ఎన్నో రోజుల వరకు మృతులను గుర్తించే దురదృష్ట సంఘటనలు మన దృష్టికి వస్తాయి.కరోనా కాలంలో ఇలాంటి సంఘ టనలు కోకొల్లలుగా దర్శించాయి. ప్రపంచం తాత్కాలిక మజిలీ అని తెలిసి కూడా ఎందుకు సంబంధాలు దూరం అవుతున్నాయి? ఈ నేపథ్యంలో ఎపుడూ సామాజిక అంశాలను స్పర్శించే జమాఅతె ఇస్లామీ హింద్ సంస్థ దేశవ్యాప్తంగా ఆదర్శ పొరుగు వారు ఆదర్శ సమాజం అన్న దృక్పథం వాస్తృతం చేస్తూ "పొరుగు వారి హక్కులు" ఉద్యమం నవంబర్ 21-30 ప్రారంభించింది. పది రోజులు వివిధ రూపాల్లో ప్రజల్లో మమైకమవుతూ, ఇరుగు పొరుగు సస్సంబంధాలు పెంపొందించే ప్రయత్నాలు చేస్తుంది. ఈ సంధర్భంగా దేశవ్యాప్తంగా తమ క్యాడర్ ను సమాయత్తం చేస్తూ ఉద్యమంలో ఖుర్ఆన్ వెలుగులో, ముహమ్మద్ (స) ప్రవక్త బోధనల వాస్తవికతను వారి ముందు ఉంచింది. ఆదర్శమైన పొరుగువారితోనే ఆదర్శప్రాయమైన సమాజం సాధ్యమనే స్పష్టత ఇచ్చింది. "మీ పొరుగు వారి పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండండి, తద్వారా మీరు విశ్వాసంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారు" అన్న సూక్తి విశ్వాసంతో ముడిపెట్టి మనసును తట్టిలేపింది. పొరుగు వారితో సత్సంబంధాలు కలిగి ఉండటం మన సామాజిక అవసరం. వాళ్ళకూ మనం, మనకు వారు ఓ కవచంలా ధీటైన రక్షణగా నిలువాలి. అంతకు మించి అది ఓ ధార్మిక విధి గా పేర్కొనబడింది.ఒక వ్యక్తి కుటుంబ సభ్యుడైనా, ఇరుగుపొరుగు తో మానవ సమాజం ఉనికి లోకి వస్తుంది. పొరుగు వారు సమీపులు. ఈ సమూహాలే ప్రదేశాలుగా, గ్రామాలుగా, పట్టణాలుగా విస్తరిస్తాయి. ఇరుగుపొరుగు ఒక అమూల్యమైన పటిష్టమైన బంధుత్వం. కాబట్టి వారి మధ్య సహజంగా ఆప్యాయత, నమ్మకాలు ఏర్పడుతాయి. ఇచ్చిపుచ్చుకోవడం, కష్టసుఖాలు పంచుకోవడం, సహాయసహకారాలు చేసుకోవడం ఓ బాధ్యతగా మారిపోతుంది. మన ఇల్లు, పొలం అమ్మాలన్న మొదటి ప్రాధాన్యత పొరుగు వారికే ఇవ్వాలి. నేడు దూరం అవుతున్న ఈ సంబంధాలు బలహీనపడకుండా చూసుకోవాలి. మంచి పొరుగువారిగా మసలుకోవడం, ప్రవర్తించడమే కాదు, మంచి పొరగువారిని పొందటానికి ప్రయత్నిస్తూ ఉండాలి. ఇతరులు ఎటువంటి పొరుగు వారిని ఇష్టపడతారో అలాంటి పొరుగువారిగా మారటానికి శ్రమించాలి. మీ పొరుగు వారే మీకు దర్పణం. మనం మంచి వ్యక్తిగా పొరుగువారు తాకీదు చేయడం మన వ్యక్తిత్వానికి కొలమానమని ప్రవక్త ముహమ్మద్ (స) స్పష్టం చేశారు. మన నడవడిక వల్ల ఇతరులు మరీ ముఖ్యంగా మన పొరుగువారు బాధ పడకూడదు. మన నిత్య జీవన సమయాల్లో, కార్యాలయల్లో, ప్రయాణాల్లో, వైద్యశాలలో కూడా మనతో గడిపేవారు మనకు తాత్కాలిక పొరుగు వారే! మన ఏ ఆచరణా కూడా పొరుగు వారికి ఇబ్బంది కలిగించరాదు. ఈ సంధర్భంగా దైవం ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, దైవ సాక్షిగా ఆ వ్యక్తి విశ్వాసి కాదు అంటు మూడు సార్లు పలికారు. ఆ వ్యక్తి ఎవరిని అడుగగా ఇలా సెలవిచ్చారు, ఎవరి నడవడికతో, ఇబ్బందులతో అయితే అతని పొరగువాడు సురక్షితంగా ఉండడో ఆ వ్యక్తి. మరో చోటా ప్రవక్త ముహమ్మద్ (స) తాకీదు చేసారు, నీ పొరుగువారు ఆకలితో ఉంటే నీవు కడుపు నిండా భోజనం చేయటం విశ్వాసి గా తగదు ఆన్నారు. నీవు పండ్లు తింటే ఆ ఫలాలా తొక్కలు



అగుపించేలా బయటవేయకు, నీ పొరుగు పేదవారి పిల్లలుంటే వాళ్ళ మనసుకు బాధ కలగవచ్చు అన్నారు. పరలోకంలో నీ గురించి నీ పొరుగు వారి సాక్ష్యం ఆమోదించ బడుతుంది. మానవీయమైన కోణంలో, పొరుగువారి విషయంలో ఇస్లామీయ బోధనలు మనిషిని ఉన్నత స్థాయికి చేరుస్తాయి.

ప్రస్తుత పరిస్థితి సమాజ సౌందర్యాన్ని. దాని పరిమళాలను కుదించి వేస్తున్నాయి. ఈ కాలంలో స్వార్థం పెరిగిపోవడంతో ప్రజలకు తమతమ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పొరుగు వారి గురించి ఆలోచించే వారే కరువయ్యారు. ప్రైవసీ పేరుతో దూరాలు పెరిగిపోయి సందేహాలు అనుమానాలు పెరుగుతున్నాయి. దీనివల్ల మనసులో ఒంటరితనం, భయాందోళనలు, అస్థిరతలు పెరుగుతున్నాయి. సామాజిక బంధాలు బలహీనమవుతున్నాయి. పరస్పర సహకారం, స్నేహ భావాలు కొలరవడుతున్నాయి. అందుకే మనమంతా మంచిగా వ్యవహరిస్తూ మంచి పొరుగు పెంపొందించుకుందాం. పొరుగు మంచిదైతే సమాజం మంచిదవుతుంది. సమాజం మంచిదైతే దేశం మంచిదవుతుంది. రండి! మనం మన దేశాన్ని అంతా కలిసికట్టుగా ఉండే దేశంగా, ప్రేమ ఆప్యాయతలను పంచే దేశంగా, విద్వేషాలు, వైషమ్యాలకు తావు లేని దేశంగా, శ్రేయో సుఖాలకు నిలయమైన దేశంగా, త్యాగ నిరతి తో కూడిన, నిస్వార్థ చిహ్నానికి నిలయమైన దేశంగా మార్చుకుందాం. ఈ సదుద్దేశంతో మొదలయిన దేశవ్యాప్త పొరుగువారి హక్కుల ఉద్యమంలో కలిసి నడుస్తూ ప్రేమ శాంతి మానవత్వం పంచుదాం.

# రైతన్న మీకోసం - మన మంచి ప్రభుత్వం కార్యక్రమం

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు





**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 24**

ఈరోజు ఆదోని నియోజకవర్గం లో అరెకల్ గ్రామంలో మాజీ శాసనసభ్యులు ఆదోని టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల వరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం - మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమాపతి నాయుడు మాట్లాడుతూ 'రైతన్న మీకోసం మంచి ప్రభుత్వం ప్రభుత్వ సేవలు ?ఆదోని లో రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వారికి ప్రభుత్వ సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం నేటి నుంచి 30 తేదీ వరకు చేయాలని ఆదోని టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొంకా మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలతో కలిసి ఇంటింటి వెళ్లి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యాంశాలు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటిస్తారు.?ఇంటింటికి ప్రచారం వివిధ శాఖల అధికారులు,సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి రైతులను కలుస్తారు.?'పంచ సూత్రాల'పై అవగాహన రైతులకు వ్యవసాయంలో లాభసాటి విధానాలైన పంచసూత్రాలను వివరిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# 9 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### డిసెంబర్ 6,7 తేదీలలో కడప నగరంలో జరుగు మహాసభలను జయప్రదం చేయండి

### ఆదోని జిల్లా తోనే అభివృద్ధి సాధ్యం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ



**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 24**

ఆదోని మండలంలో మున్సిపాలిటీ మైదానం నందు కరపత్రాలు విడుదల చేశారు ఆదోని జిల్లా ప్రకటించాలి. ఐదు నియోజకవర్గాల్లో మండలాలు విభజన చేసి అభివృద్ధి కోసమే ప్రత్యేక ఆదోని జిల్లా ప్రకటించాలని జరిగింది. ఈ సమావేశానికి బోయ మునిస్వామి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ఉన్మాద చర్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని దీనివలన మైనార్టీ మతస్థులకు ఒక అభద్రతాభావం కలిగిందని సెక్యులర్ దేశమైనటువంటి మనదేశంలో ఎలాంటి మతోన్మాదం నైనా తుది ముట్టించాలని పేర్కొన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధిలో మాటల మాటలు జోరు తప్పితే ఆచరణలో అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని అవకాశవాద రాజకీయాలని పెంచి పోషిస్తున్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఈ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీకి పెద్ద తేడా ఏమీ కనిపించడం లేదని ఇలాంటి రాజకీయ వ్యవస్థల ద్వారా ప్రజలకు పోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బలపడి ప్రత్య న్యాయమా వ్యవస్థని రూపొందించుట కోసం ఆదోని జిల్లా ప్రకటించాలని చర్చిస్తామని అన్నారు. కడపలో డిసెంబర్ 6,7 తేదీల లో జరిగే మహాసభలకు ప్రజలు కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ రాష్ట్ర మహాసభలకు ఆలూరు మండల నుంచి తరలిరావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బెల్దర్ రాజు వడ్డే తిక్కన్న వడ్డే రాజు నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను త్వరితగతిన పరిష్కరించండి

**నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయండి**

**డ్రోన్ వినియోగ వివరాలను ప్రతిరోజూ నమోదు చేయండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నవంబర్ 7న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. నందికొట్కూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని మద్యం దుకాణం విద్యార్థుల్లో చెడు అలవాట్లకు దారితీస్తోందని వచ్చిన ఫిర్యాదుపై దాన్ని తొలగించే చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఇదే మండలంలో నిర్మిస్తున్న ఎన్హెచ్ 340 సి రహదారి కారణంగా బ్రాహ్మణకొట్కూరు రైతులు సాగు భూములకు వెళ్లలేకపోతున్నందున సమస్యను పరిష్కరించాలని ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. హంద్రీ%-%నీవా కెనాల్ పనుల్లో పొలాల్లో పడిన ఇసుకను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో జరిగే సమావేశాలకు జడ్పిటిసి, ఎంపీటీసీలను ఆహ్వానించడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ప్రోటోకాల్ ప్రకారం తప్పనిసరిగా ఆహ్వానం పంపాలని డిప్యూటీ సీఈఓకు ఆదేశాలు జారీ చేశారు. కొత్తపల్లి మండలంలో రీసర్వే పనులకు తహశీల్దార్ హాజరు కాకపోవడం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బన్నూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఈఈ, వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల కేటాయింపులో లోపాలు రాకుండా చూడాలని ఆదేశించారు. డిసిల్టింగ్ పనులు బండ్ బలపరచే విధంగా ఉండాలని, దుద్యాల గ్రామంలోని చెరువు అక్రమణలను తొలగించాలని కూడా కలెక్టర్ స్పష్టం చేశారు. దేవాదాయ శాఖకు చెందిన కురుకుంద గ్రామ దేవాలయాలకు సంబంధించిన గెజిట్ వివరాలు ఇవ్వాలని దేవాదాయశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. శనగ విత్తనాల పంపిణీ అర్హులైన రైతులకు పూర్తిగా జరగాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటుచేయాల్సిన 7 నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్లలో పాణ్యం, ఆత్మకూరు, ఆళ్లగడ్డ యూనిట్లు ఇంకా ప్రారంభం కాలేదని, వీటిని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలకు అందజేసిన డ్రోన్ల వినియోగాన్ని ప్రతిరోజూ డ్రోన్ మార్ట్‌లో నమోదు చేయాలని, ఎన్ని గంటలు ఫ్లై చేశారో, ఏ పనులకు వినియోగించారో శాఖాపరమైన ఈమెయిల్ ఐడీలతో కలెక్టరేట్‌కు పంపాలని కలెక్టర్ సూచించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలి

**ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**భూపాలపల్లి నవంబర్ 24 పల్లె వెలుగు ప్రతినిధి:**

గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 9వ, 10వ తరగతులను పరిశీలించి, విద్యార్థులతో పాఠాలు చదివించి అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని సూచించారు.తదుపరి తరగతుల్లో డిజిటల్ బోధన విధానాలు వినియోగిస్తున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో డిజిటల్ పరికరాలను సమర్థంగా ఉపయోగించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా గౌతమ్ అనే విద్యార్థి యూనిఫాం ధరించకపోవడాన్ని గమనించి యూనిఫాం ఎందుకు ధరించలేదని కలెక్టర్ అడగగా, "ఈరోజు నా బర్త్‌డే సార్" అని విద్యార్థి చెప్పడంతో ఆ విద్యార్థికి జిల్లా కలెక్టర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, అతనిని అభినందించి భవిష్యత్తులో మంచి విద్యార్థిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద్, పాఠశాల హెచ్ ఎం తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయకపోతే దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తాం

**సిపిఎం**

**రోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని వినతి తీసుకోవడానికి నిరాకరించిన ఆర్ఎంవోపై చర్యలు తీసుకోవాలి -సిపిఎం**




**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

నంద్యాల జిల్లా ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు నంద్యాల పట్టణంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో సమస్యలు విలయతాండవం చేస్తున్న పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం లేదని వెంటనే రోగుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఎదుట నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు వి ఏసురత్నం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,మౌలాలి పట్టణ కమిటీ సభ్యులు జైలాన్ లతోపాటు సత్యం, కేశాలు,నాగేంద్ర, రవి, రాణా, హుసేని, గోరెభాష లతో పాటు మరో 50 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, యేసురత్నం, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ నంద్యాల జిల్లా అయినా తర్వాత అన్ని ప్రాంతాల నుండి వేలాదిమంది రోగులు నిత్యం వస్తున్నారని వారికి సరిపడే విధంగా ఓపి సెంటర్లు లేవని ఓపి సెంటర్ల సంఖ్యను వెంటనే పెంచాలని,డేటా ఆపరేటర్లతో పని చేయించాలని, అదేవిధంగా మారుతున్న పరిస్థితులలో గుండె జబ్బులు ఎక్కువ అవుతున్నాయని, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేక సరైన సమయాలలో డబ్బులు లేక చనిపోవడం జరుగుతుందని, వెంటనే కార్డియాలజీ విభాగం ను ఏర్పాటు చేయాలని, ఆస్పత్రిలో అన్ని రకాల మందులు సరిపడా లేవని రోగులకు, ప్రజలకు అందుబాటులోకి 24 గంటలు తీసుకువచ్చేలా జనరిక్ మందుల షాప్ ఏర్పాటు చేయాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా గర్భిణి లను నార్మల్ డెలివరీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని, నంద్యాల కు మెడికల్ కాలేజీ ఏర్పాటైన తర్వాత కూడా ఆసుపత్రిలో రోగుల సంఖ్య కు అనుగుణంగా సిబ్బంది నియామకాలు చేపట్టలేదని, వెంటనే ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకాలను చేపట్టాలని, ఆసుపత్రికి రోగులను చూసేందుకు బంధువులు వందలాదిమంది వస్తున్నారని ఇక్కడ భోజనం చేసుకునేందుకు, విశ్రాంతి తీసుకునేందుకు సరిపడా వసతి సదుపాయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కారం చేయాలని లేకుంటే సిపిఎం పార్టీగా దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రం అందించేందుకు వెళ్లగా ఆస్పత్రి సూపరిండెంట్ లేకపోవడంతో అక్కడ ఉన్న ఆర్ఎంవో వెంకటేశ్వర్లు సిపిఎం నాయకత్వం సంప్రదించగా నాకు సంబంధం లేదు. నేను ఏ వినతిపత్రం తీసుకోను నేను రాను నాకు ఎవరేమైపోయిన నాకేమీ అవసరం లేదు అంటూ నిర్లక్ష్యంగా ఫోన్లో నిమిషాల తరబడి మాట్లాడడానికి సమయం కేటాయించుకోవడం చాలా దుర్మార్గంగా ఉందని అటువంటి అధికారిపై తక్షణమే రాష్ట్ర మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ , డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, గతంలో కూడా ఇలాగే స్పందించారని ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే ఆర్ఎంఓ వైఖరి పై ఆందోళన చేయాల్సి వస్తుందని, రోగుల పట్ల ఆసుపత్రిలో సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్న వారి పట్ల నిర్లక్ష్యంగా వహిస్తూ మాట్లాడుతున్న ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో ప్రజలే తిరగబడతారని అన్నారు.

# పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలి

**ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో మంత్రి సీతక్క,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి నవంబర్ 24 పల్లె వెలుగు ప్రతినిధి:**

పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదరికం తగ్గాలంటే మహిళ ల చేతిలో డబ్బు ఉండాలని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో అడబిడ్డలకు చీరలు సారే ఇవ్వడం అనవాయితి అని మహిళలు సంతోషంగా ఉంటే ఇల్లు సంతోషంగా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్పూర్తితో మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా ఎదగాలని ఇందిరా మహిళా శక్తి అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. మహిళలు ఆకాశంలో సగమని, పురుషులతో సమానంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మన్నిక నాణ్యత కలిగిన చీరెలు పంపిణీ చేస్తున్నామని సిరిసిల్లలో మహిళా సంఘాల సభ్యులు పరిశీలించి నీలి రంగులు చీరెలు ఎంపిక చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్రంలోని ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటే మహిళలకు భరోసా అని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లకు 6 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పకడ్బందీగా చీరెలు పంపిణీ చేస్తున్నామని ఆధార్, ఫోటో తీసుకుంటున్నామని వివరించారు. కష్టాలు శాశ్వతం కాదని, కన్నీళ్లు పెట్టుకోవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. మహిళలంటే శక్తి, యుక్తి ఉండాలని స్పష్టం చేశారు.మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్తు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, మీసేవ కేంద్రాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి అంటే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరున మంజూరు చేస్తున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మహిళల పేరున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 6 కోట్ల రుణాన్ని వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమై పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నదే. ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొత్తపల్లి గోరి, చిట్యాల, గణపురం, శాయంపేట మండలాలలో మహిళల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని వారికి నెలకు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు అందించనున్నామని, రుణాలను. సద్వినియోగం చేసుకొని పాడి యూనిట్లు వంటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి ఆయిల్ తీసే పరిశ్రమ, అలాగే గాంధీనగర్లో 200 కోట్లతో హైదరాబాద్, వరంగల్ కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టామని ఇందుకోసం నెలకు ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయలు భారం పడుతున్నట్టు తెలిపారు. సంవత్సరానికి 4 వేల కోట్లు భారం అయినప్పటికీ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలకు అత్యవసర సేవలకు అంబులెన్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల ఆశీస్సులు ఈ ప్రభుత్వానికి ఉండాలని ఆయన తెలిపారు. మండలంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు పంచాయతీరాజ్ శాఖ నుండి 52 కోట్ల రూపాయలు సీతక్క మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి మంచి పథకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి అన్ని జిల్లాల్లోని మహిళ సంఘాలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా శక్తి ద్వారా మహిళలు అభివృద్ధి సాధించాలని ఆయన స్పష్టం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళల పేరుతో క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు సోలార్, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నామని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా ఉంటుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండలాన్ని శాసిస్తున్న 'బెట్టింగ్' భూతం

# జేపీ నగర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో చెలగాటమా.

### జెపి నగర్ సంక్షేమ గురుకుల పాఠశాలను ముట్టడించిన విద్యార్థి సంఘం నేతలు.




**కల్వకుర్తి నవంబర్ 24 పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తి మండల పరిధిలోని జెపి నగర్ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి భరత్ ను గోపాల్ అనే ఉపాధ్యాయుడు తాను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదని రెండు రోజుల క్రితం సుమారుగా 150 గుంజీలను పనిష్మెంట్ గా చేయించడం జరిగింది. ఆ విద్యార్థి తీవ్ర అస్వస్థతకు గురై నడవలేని, నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థిని పరామర్శించారు. అనంతరం జెపి నగర్ సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద చేరుకొని , విద్యార్థి పట్ల అమానుషంగా ప్రవర్తించి, 150 గుంజీలను తీయించిన ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ ను ఆరా తీయగా గోపాల్ అనే ఉపాధ్యాయుడు గతంలో కూడా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చినందున వెంటనే ఆయనను సస్పెండ్ చేస్తున్నామని వైస్ ప్రిన్సిపాల్ బాలేశ్వరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని విద్యార్థి సంఘాల నాయకులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ప్రేమ్ కుమార్, లక్ష్మణ్, అరవింద్, పృధ్వి, రామానుజన్, ప్రవీణ్, విద్యార్థి భరత్, తల్లి తండ్రి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ కు ఘన సన్మానం

### -శాలువాతో సత్కరిస్తున్న దబ్బేట రమేష్



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి నవంబర్ 24** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బట్టు కర్ణాకర్ ను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట రమేష్ సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దబ్బేట రమేష్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ నుండి విద్యార్థి దశలో కీలకంగా పనిచేస్తూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిని గుర్తించిన అధిష్టానం ఆయనను జిల్లా అధ్యక్షుడిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బట్టు కర్ణాకర్ ఇకముందు మరెన్నో ఉన్నతమైన పదవులను చేపట్టి..ప్రజల ఆశీస్సులతో..దేవుని దీవెనలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆ పార్వతీ-పరమేశ్వరుల దయతో ప్రజా సేవ చేసే బలం బట్టు కర్ణాకర్ కు కలిగించాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల నాయకులు బండారి రాజు, పర్లపల్లి మాజీ సర్పంచ్ దొమ్మాటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నా.. మీ కోసం.. కార్యక్రమం

### సీఎం రాసిన లేఖను రైతులకు అందజేస్తున్న కోటపాడు మాజీ సర్పంచ్ శకుంతలమ్మ.





**సిరివెళ్ల(పల్లెవెలుగు )** నేటి(సోమవారం) నుండి డిసెంబర్ 02 వరకు 'రైతన్న మీ కోసం' రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సిరివెళ్ల మండలం మండలం కోటపాడుగ్రామంలో మాజీ సర్పంచ్ శకుంతలమ్మ, రైతును రాజు చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఏం చేస్తుందో.. రాబోయే ఐదేళ్లలో ఏం చేయబోతుందో రైతులకు వివరిస్తూ.. నేను రైతు బిడ్డనే. ప్రతి రైతు కష్టం నాకు తెలుసు. మీతో కలిసి నడుస్తా. మీ సమస్యను పరిష్కరించేందుకు మీకు అండగా ఉంటా అని సీఎం రాసిన లేకను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బూసి రెడ్డి, సుబ్బారావు,కార్యకర్తలు మరియు పంచాయతీ సెక్రెటరీ మనోహర్, వెటర్నరీ డాక్టర్, రైతు భరోసా సుభాష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ 'బెస్ట్ డ్రైవర్'చిలకల గోపాల్‌కు ఘన సన్మానం

### 33 ఏళ్లుగా ప్రమాద రహిత సేవలు..



**సిరివెళ్ల ప్రతినిధి (పల్లెవెలుగు):** విధి నిర్వహణలో అంకితభావం, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ చిలకల గోపాల్‌ను రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన చిలకల గోపాల్, నంద్యాల ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత 33 సంవత్సరాలుగా ఆయన ఎటువంటి ప్రమాదాలకు తావివ్వకుండా, అత్యంత జాగ్రత్తగా బస్సును నడుపుతూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. ఆయన పనితీరును గుర్తించిన నంద్యాల ఆర్టీసీ డిపో అధికారులు ఇటీవలే చిలకల గోపాల్‌ను 'బెస్ట్ డ్రైవర్' అవార్డుతో సత్కరించారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలను అభినందిస్తూ రోటరీ క్లబ్ వారు చిలకల గోపాల్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. చిలకల గోపాల్ గతంలో కూడా తన ఉత్తమ సేవలకు గాను ఆర్టీసీ డిఎం, రవాణా శాఖ జిల్లా అడిషనల్ ఎస్పీ, ట్రాఫిక్ సిఐ మరియు ఆర్టీవో చేతుల మీదుగా సన్మానాలు అందుకున్నారు. కోటపాడు గ్రామస్తులు సైతం గోపాల్‌ను మంచి సేవా తత్వం, మానవతా మూర్తిగా, గొప్ప వ్యక్తిత్వం కలిగిన మనిషి

### యువత భవిష్యత్తులను మింగేస్తున్న ఈజీ మనీ మాయ

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి:**

"ఇందు కలడు.. అందు కలడు అని సందేహంబు వలదు" అని ప్రహ్లాదుడు అన్నట్లునేడు ఒంటిమిట్ట మండలంలో 'ఈ గ్రామమా? ఆ గ్రామమా?' అనే తేడా అస్సలు లేకుండా, ఎక్కడ చూసినా బెట్టింగ్ అనే దయ్యం కూర్చొని ఉంది. చీకటి పడగానే పక్క వీధుల్లోనూ, గ్రామం చివరి చెట్ల నీడల్లోనూ, కట్టడాల వెనుకనూ ఈ వ్యసనం నిశ్శబ్దంగా నెత్తురుతాగుతోంది. మొదట సరదాగా, తర్వాత అలవాటుగా, చివరకు వ్యసనంగా మారి యువతను జీవితాంతం గొలుసుల్లో బంధించే మౌన విషం ఇదే. రేపటి భవిష్యత్తు తమ చేతుల్లో ఉందని నమ్మాల్సిన యువత, ఒక్కోసారి గెలిచిన ముక్క డబ్బు కోసం ఇరవై సార్లు ఓడి, తమ జీవితాన్ని సాయం లేని స్థితిలోకి నెట్టేస్తున్నారు.

**ఈజీ మనీ.. వ్యసనపు గొలుసుల్లో యువత**

ఒక్కసారి బెట్టింగ్ గెలిస్తే చాలు'మళ్లీ గెలుస్తా', 'ఇంకోసారి ట్రై చేస్తా' అన్న తపన యువతను పూర్తిగా పట్టిపీడిస్తోంది. ఉద్యోగం రావాలి, ఇంటికి తోడుగా నిలవాలి, అభివృద్ధి సాధించాలి అనే ఆశలు క్రమంగా కరిగిపోతూ, బెట్టింగ్ మాయలో పడిన యువత నిష్ప్రయోజక గమనంలోకి జారిపోతున్నారు. తమకు తెలిసీ తెలియక అప్పులు పెరిగి, వాటిని తీర్చడం కష్టమవుతోంది. ఒకసారి వెనుదిరిగి చూస్తే, వాళ్లు కోల్పోయింది డబ్బు మాత్రమే కాదుమరింత విలువైన సమయం, కలలు, భవిష్యత్తు అని అర్థమవుతోంది.

**ఆస్తులు అమ్ముకున్న కుటుంబాలు ౹ మౌన విలాపం**

ఒంటిమిట్ట ప్రాంతంలోని పలు గ్రామాల్లో బెట్టింగ్ బారిన పడిన కారణంగా అనేక కుటుంబాలు తమకు ఉన్న బంగారాన్ని, పంటలను, రెండు మూడు చోట్ల ఇళ్లు కూడా అమ్ముకున్న పరిస్థితి ఎదురైంది. "ఇదే చివరి సారి చెల్లిస్తే నా పిల్లాడు మారిపోతాడు" అనే అమాయక నమ్మకంతో తల్లిదండ్రులు తమ ఆస్తులను అమ్మేస్తున్నారు. వృద్ధుల గది బయట రోజురోజుకీ పెరుగుతున్న ఊసులు, కన్నీళ్లతో నిండిన రాత్రులు, పొట్టకూటికోసం పోరాడుతున్న పిల్లల చదువులు రోడ్డుమీదపడుతున్న స్థితిబెట్టింగ్ అనే ఒకే ఒక్క పదం తెచ్చిన దారుణాలు ఇవే.

**బెట్టింగ్ లో కి కిడ్నాప్‌లు కూడా**

అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటేబెట్టింగ్ లో డబ్బులు ఓడిపోయి అప్పులు పోగుచేసుకున్న కొంతమంది యువకులు డబ్బులు ఇవ్వలేకపోతే వారిని కిడ్నాప్ చేసి తల్లిదండ్రుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసే ఘటనలు ఇటీవల మండలంలో వెలుగుచూస్తున్నాయి. పరువు పోతుందన్న భయంలో ఈ సంఘటనలను బయటపెట్టడానికి కుటుంబాలు వెనుకంజ వేస్తుండటమే అసలు ప్రమాదం. తల్లిదండ్రులు మౌనంగా డబ్బు ఇచ్చి తమ పిల్లలను తిరిగి ఇంటికి తీసుకురావడం, బయటకు చెప్పకుండా అవమానాన్ని దాచివేయడంఇవన్నీ గ్రామాల్లో ఆవేదనను పెంచుతున్నాయి.

**తల్లిదండ్రులపైనే దాడులు ౹ మసకబారుతున్న బుద్ధి**

వ్యసనం ఎంత దూరం వెళ్లిందో ఇటీవల జరిగిన ఒక ఘటన చెబుతోంది. డ్వాక్రా రుణం తెచ్చుకున్న ఓ మహిళ నుండి ఆమె కుమారుడు బెట్టింగ్‌కి డబ్బులు ఇవ్వలేదని దాడి చేసి బలవంతంగా డబ్బులు తీసుకెళ్లాడు. ప్రేమ పెంచిన తల్లిని కూడా చూడని స్థితికి ఈ వ్యసనం యువతను నెట్టివేస్తోంది. తల్లిదండ్రులు మాట చెప్పినా వింటం లేదు, కోపం పెరిగితే ఇంట్లోనే గొడవలు, వస్తువుల ధ్వంసం, తల్లిదండ్రులపై చేతులు వేయడం కూడా వాడుకగా మారిపోతోంది.కుటుంబాల్లో పెరుగుతున్న చీకటి ౹ చిరునవ్వు వెలసిపోతున్న రోజులు ఇన్నాళ్లుగా ప్రేమగా, ఆనందంగా ఉండే ఇళ్లునేడు నిశ్శబ్దంతో, వాదనలతో, రాత్రి నిద్ర లేక నేలమీద ఒంటరిగా కూర్చునే తల్లిదండ్రులతో నిండి ఉన్నాయి. బెట్టింగ్ అనే మత్తు యువతను పట్టిపీడిస్తుండగా, కుటుంబ సభ్యులు ఎదురుచూసేది ఒక్కటేఎప్పుడెప్పుడు ఈ భయం ఇల్లు విడిచి వెళుతుందా అన్న ఆశ. గడిచిపోయిననాటి ఆనందాలు తిరిగి రావడం దాదాపు అసాధ్యంగా మారిపోతున్నాయి.






**ఇది ఆగాలంటేపోలీసులు, పెద్దలు, సమాజం కలిసి రావాలి**

పోలీసులు గ్రామాల్లో అకస్మిక తనిఖీలు మరింత పెంచాలి. బెట్టింగ్ నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాత్రి పహారా బలపరచాలి. యువతను కౌన్సెలింగ్ చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేయాలి. గ్రామ పెద్దలు, డ్వాక్రా సంఘాలు, యువజన సంఘాలు కలిసి "మా గ్రామంలో బెట్టింగ్ ఉండకూడదు" అని ఒక మాటగా నిలబడాలి. తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ వాడకాన్ని గమనించాలి, ఆకస్మిక ఖర్చులను పరిశీలించాలి. పిల్లల్లో కోపం, అసహనం పెరిగితే ముందే మాట్లాడి మార్గదర్శనం చేయాలి.

**యువత మేలుకుంటేనే ....**

బెట్టింగ్ అనేది బయటకు కనిపించని మౌన వ్యసనం. మొదట చిన్న అలవాటుగా మొదలైన ఈ దయ్యం, చివరికి కుటుంబాలను చీల్చివేసే క్రౌర్యంగా మారుతోంది. దీనిని ఆపేది పోలీసులు మాత్రమే కాదుగ్రామం, సమాజం, కుటుంబాలు కలిసి మేల్కొన్నప్పుడే. కుటుంబాలు కోల్పోయిన డబ్బు తిరిగి రావకపోయినా, ఈరోజు మొదలయ్యే అవగాహన రేపటి తరాన్ని కాపాడగలదు. ఎందుకంటేయువత నిలిస్తేనే గ్రామం నిలుస్తుంది. గ్రామాలే దేశానికి ఆవు పట్టు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి . మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరపున, తెలుగుదేశం పార్టీ తరపున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## బ్రాహ్మణులను కించపరిస్తే సహించేది లేదు

### విద్వేషపూరిత పాట పాడిన పల్లెవోలు రమణపై క్రిమినల్ కేసు పెట్టాలి

### యూట్యూబ్ నుంచి వెంటనే ఆ పాటను తొలగించాలి

### 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎన్డీయే కూటమి నాయకుల ఫిర్యాదు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** బ్రాహ్మణుల ఆచార వ్యవహారాలను కించపరుస్తూ, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పాటలు పాడిన పల్లెవోలు రమణ, సి.డి. నరసయ్య (భారతీయ నాస్తిక సమాజం)లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎన్డీయే కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎస్.కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కర్నూలు 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు (మెమోరాండం) అందజేశారు.

**వివరాల్లోకి వెళితే:**"అంగి ఎందుకు వేసుకోవు ఓ బాపనయ్య" అంటూ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని, అర్చక పౌరోహితులను, వారి వస్త్రధారణను ఎగతాళి చేస్తూ పల్లెవోలు రమణ ఒక పాటను రూపొందించారని నాయకులు ఆరోపించారు. ఇది కేవలం ఒక కులాన్ని కించపరచడమే కాకుండా, ఇతర సామాజిక వర్గాలను బ్రాహ్మణులపైకి ఉసిగొల్పేలా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యూట్యూబ్ ఛానల్స్ నుంచి ఈ పాటను తొలగించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**తీవ్రంగా ఖండించిన నాయకులు:** ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీయే కూటమి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ఇతర నాయకులు మాట్లాడుతూ.. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని దూషించడం సరికాదని హితవు పలికారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

**పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.వి. రామకృష్ణ, మదన్న, భారతీయ జనతా పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, జనసేన 29వ డివిజన్ ఇంచార్జ్ షబ్బీర్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, బ్రాహ్మణ సంఘం నాయకులు సురేష్, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం సీతారామపురం గ్రామంలో గజ్జ వెంకటసుబ్బయ్య కు చెందిన పశు వుల పాక ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో దగ్ధమైంది. సోమవారం మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందజేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## మహానంది దేవస్థానానికి భారీ విరాళం





**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న అభివృద్ధి పనులకు హైదరాబాద్ కు చెందిన భక్తురాలు రూ.1 కోటి 25 లక్షలు అందిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాదుకు చెందిన ఎన్నారై వడ్లమూడి సరోజినీ భర్త వడ్లమూడి రమేష్ బాబు జ్ఞాపకార్థంగా, మహానంది దేవస్థానంలో నిర్మిస్తున్న నందీశ్వర సదనం తొలి అంతస్తు నిర్మాణానికి విరాళా పత్రాలు అందజేసినట్లు తెలిపారు. దాతను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, సీనియర్ అసిస్టెంట్ జగదీశ్వరరెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు హెచ్.ఆర్. పాలసీ, ఎం.టి.ఎస్ అమలు చేయాలనీ మంత్రి ఫరూక్ కి వినతిపత్రం సమర్పించిన జేఏసీ నాయకులు.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్-జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వేలాది మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి నంద్యాల సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్-జేఏసీ తరపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ స్పందిస్తూ ఈ విషయాలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, ఉపాధ్యక్షుడు ఆదిశేషయ్య, ప్రధాన కార్యదర్శి శేఖర్, కార్యదర్శి పుల్లారెడ్డి, ఉర్దూ డిఐ అస్మద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల అడవుల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పర్యటన

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్ 24 (పల్లె వెలుగు) :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు నల్లమల అడవుల్లో పర్యటించడం జరిగింది. భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలో భాగంగా బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నల్లమల అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ చెంచుపెంటలో చెంచు గిరిజనులను పరమర్శించి బౌ రాపూర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

భారతీయ జనతా పార్టీ చెంచులకు చేసినటువంటి అనేక సేవా కార్యక్రమాలు, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఆదివాసులకు చేసినటువంటి అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను వివరించడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రపతిగా గిరిజన ఆదివాసి ఆడపడుచు ద్రౌపతిముర్మును రాష్ట్రపతిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదే అని వారన్నారు. ఏకో ఫ్రెండ్లీ కార్యక్రమంలో 186 ఇండ్లను మంజూరు చేసి కట్టేయడం జరిగింది. రాబోయే రోజులలో ఈ చెంచులకు సంబంధించినటువంటి ఒక గురుకుల పాఠశాల, కేంద్ర విద్యాలయం నిర్మాణం చేసే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశంలో అంత్యోదయ సిద్ధాంతాన్ని పాటించి చిట్టచివరి వ్యక్తికి న్యాయం జరిగే విధంగా చేస్తున్నటువంటి ప్రభుత్వం





భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అని వారన్నారు. భారతీయ జనతా పార్టీ నిస్వార్థమైనటువంటి ప్రజా సేవ చేసేటటువంటి పార్టీగా దేశ ప్రజలు గుర్తించి మూడు సార్లు అధికారం కేంద్రంలో అప్పజెప్పడం జరిగింది అన్నారు. అనంతరం చెంచుల అందరికీ దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా ప్రతి ఒక్కరికి భగవాన్ బిస్సా ముండా గారి ఫోటో నరేంద్ర మోడీ గారి ఫోటో పంపిణీ చేయడం జరిగింది. బిజెపి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు మాజీ ఎంపీ పోతుగంటి రాములు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు రాష్ట్ర కార్యదర్శులు పోతుగంటి భరత్ ప్రసాద్ తోటపల్లి రవి కళ్యాణ్ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవి నాయక్ రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు గణేష్ రాష్ట్ర అధికార ప్రతినిధులు సోలాంకి శ్రీనివాస్ కట్ట సుధాకర్ మంగ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గౌడ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అఖిల్ రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షులు జానకి తేజస్విని లింగాల మండల్ ప్రెసిడెంట్ నవీన్ పోల్ దాసు రాము మల్లె కేడి లక్ష్మణ్ శ్రీనివాస్ వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా ఏ హెచ్ టి యు బృందం మరియు షీ టీం బృందాలచే అవగాహన సదస్సు.

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్ 24 (పల్లె వెలుగు) :




నాగర్ కర్నూల్ మండలం, గగలపల్లి గ్రామంలోనీ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, లైంగిక దాడికి పాల్పడిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ఇంచార్జి %ంఅ% రజిత హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలు ఎవరికి ఏ ఇబ్బంది ఏదురైనా వెంటనే షీ టీం నెంబర్ కి 8712657676 లేదా డయల్ 100 కి కాల్ చేయలని చెప్పారు.మొబైల్ ఫోన్ మాయలో పడి చాలా మంది తమ సమయాన్ని వృధా చేసుకుంటున్నారు మరియు సైబర్ వలలో చిక్కుకొని తమ విలువైన సమయాన్ని మరియు సొమ్మును పోగొట్టుకుంటున్నారు. అందువల్ల విద్యార్థినీ,విద్యార్థులు ఆన్లైన్ / సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని,ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే సైబర్ టీం నాగర్ కర్నూల్ లేదా 1930 కి ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ SI రమాదేవి తెలిపారు. భరోసా కేంద్రం ద్వారా బాధితులకు పోలీసు సహకారమే కాకుండా న్యాయపరమైన, వైద్యపరమైన సహాయం అందించడంతో పాటు సానుకూల వాతావరణంలో వారికి అవసరమైన కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాము అని భరోసా టీం వివరించారు, ఇతరుల మాయమాటలు నమ్మి చాలా మంది బాధితులు తమ జీవితాలు ప్రమాదపు అంచులో హ్యూమన్ ట్రాఫికింగ్ లో పడిపోతున్నారు, మన జిల్లాలో హ్యూమన్ ట్రాఫికింగ్ కూడా పని చేస్తోంది అని ఏ హెచ్ టి యు మెంబెర్ జానకి రాములు వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం మెంబెర్స్ వెంకటయ్య, వెంకటనాయక్, స్కూల్ హెచ్ఎం రాజశేఖర్ , టీచర్స్ ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిపిఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ గౌడ్.

వెల్దండ నవంబర్ 24 పల్లె వెలుగు దినపత్రిక:



వెల్దండ మండల కేంద్రానికి చెందిన మట్ట చంద్రశేఖర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపి, జీవి వల్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ లచ్చిరెడ్డి, హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ, గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గరిక ఉపేందర్ రావు , గ్రామ పాలన ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్.

### ఫుడ్ కమిషన్ చైర్మన్ ..గోలి శ్రీనివాస్ రెడ్డి.

వెల్దండ నవంబర్ 24 పల్లె వెలుగు దినపత్రిక:



రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేదలకు అందిస్తున్న సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం పరిధిలోని అంకమోని కుంట గ్రామ సీనియర్ నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సంజయ్ రెడ్డి కి , ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 37,500 రూపాయల చెక్కును సోమవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ , చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుభాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలి



ఏపీ రైతు సంఘం...

కోసిగి నవంబర్ – 24 (పల్లెవెలుగు): ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పిలుపు మేరకు రైతుల పత్తి పండించిన పంటలకు ఒక కింటానికి 12,000 కల్పించాలని అన్నారు. అదేవిధంగా కోసిగి నాలుగవ సచివాలయం అధికారి హరినాథ్ వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఏం. గోపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులు పంటను ఇస్తారంగా సాగు చేశారు. మొదట్లో వర్షాలు తక్కువ ఉన్న పంటలు కాపాడుకుంటూ వచ్చారు. ఆ తర్వాత అధిక వర్షాలు వల్ల పత్తి పూర్తిగా దెబ్బతిన్నది. గులాబి రంగు పురుగు, కాయ తోలుచు మొదలైన వాటితో పంట దెబ్బతిని. కాయలు నేలరాయి పోయాయి. ఒక ఎకరాకు ఒక ఎకరాకు కనీసం 45 వేలు వరకు పెట్టుబడి పెట్టారు. కవులు రైతులకు మరింత పెట్టుబడి ఎక్కువైంది. కావున ఈ సంవత్సరం పత్తి రైతు పూర్తిగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథంలో వ్యవసాయ మార్కెట్లో పత్తిని తక్కువ ధరకు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ ద్వారా అమ్ముకుందామంటే తేమ శాతం అధికంగా ఉందంటూ తిరిగి వాపసు పంపుతున్నారు. సిసిఐ వారిచ్చే కింటాలుకు మద్దతు ధర ఏ మాత్రం సరిపోదు. కావున పత్తి రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. పత్తిని కింటాల్ రూ 12 వేల రూపాయలు ప్రకారము సిసిఐ ద్వారా తక్షణమే కొనుగోలు చేయాలి. తేమశాతం ఉన్న కొనుగోలు చేయాలి. పత్తిని మార్కెట్ కు తీసుకొని వచ్చే రవాణా చార్జీలు ప్రభుత్వం భరించాలి. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ శిఫా రాశులు అమలు చేయాలి. పత్తిని తీయటానికి అయ్యే ఖర్చును జాతీయ ఉపాధి హామీ పథకముతో అనుసంధానం చేయాలి. పత్తి రైతులకు వాతావరణ బీమా పంటలో వర్తింప చేయాలి. అధిక వర్షాలు వల్ల నష్టపోయిన ప్రతి పంటకు ఎకరానికి 50 వేలు రూపాయలు చొప్పన నష్టపరిహారం ఇవ్వాలి. ఇతర దేశాల నుంచి దిగుమతి తీసుకునే పత్తి పైన పత్తి పైన రద్దుచేసి సుఖాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ కార్యక్రమంలో డి. హెచ్. పిఎస్. జిల్లా నాయకులు ఓంకార్ స్వామి రైతు సంఘం నాయకులు. రైతు సంఘం నాయకులు నరసింహులు ఈరన్న శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తిరునాళ్ల భద్రతకు బందోబస్తు ఏర్పాటు చేయాలి : మైదుకూరు డీఎస్పీకి ఎస్పీజీ చర్చి కమిటీ విజ్ఞప్తి

కలసపాడు, నవంబర్ 24 ( పల్లె వెలుగు )

కలసపాడు పరిశుద్ధ పేతురు–పరిశుద్ధ పౌలు దేవాలయ 138వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, చర్చి కమిటీ సభ్యులు మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా తిరునాళ్ల సమయంలో భారీగా భక్తులు తరలివస్తారని దృష్టిలో ఉంచుకుని, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు డీఎస్పీని అభ్యర్థించారు.డీఎస్పీ రాజేంద్రప్రసాద్ గారు దేవాలయ ప్రతిష్ఠ పండుగకు హాజరవుతానని హామీ ఇస్తూ, అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు డీఎస్పీని సన్మానించారు.కార్యక్రమంలో చర్చి గురువులు రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్, చర్చి కమిటీ సభ్యులు బత్తుల కిషోర్, పల్లవోలు కమలాకర్, కారు జె. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 24





రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా గోనెగండ్ల మండల పరిధిలోని తిప్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజ్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 24

ఎమ్మిగనూరు మండల బిజెపి ప్రధానకార్యదర్శి కురువ బడేసాబ్ నూతన గృహ ప్రవేశానికి హాజరైన బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ ఈ కార్యక్రమానికి ఎల్ సి కలువ చైర్మన్ మాజి సర్పంచు రామన్న గౌడు, నందవరం మాజి ఎస్సీ మోర్చ అద్యక్షులు కె శివ, కాలనీ పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ పి శివ, బిజెపి మైనారిటి నాయకులు అబ్దుల్, ఎస్సీ బిజెపి నాయకులు డానియల్ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మెట్ల పూజ

సిరివెళ్ల (పల్లెవెలుగు ):





కడప జిల్లా కలసపాడు మండలం తెల్లపాడు గ్రామంలో కర్నాటి మధు రెడ్డి రమణారెడ్డి గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మెట్ల పూజ సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ప్రతిమ విగ్రహానికి పంచామృతాభిషేకాలు మరియు విశేష పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి భజనలతో ఆనందబరితులను చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ కలియుగ ఆరాధ్య దైవం అయినటువంటి కారణజన్ముడు శ్రీ అయ్యప్ప స్వామి పూజ ఫలితం ఎంతో అద్భుతంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని సేవించి అనంతరం దర్శనార్థం శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి చేరుకుని పావని బంగారు మెట్లని ఎక్కి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు పంచామృత ప్రసాద వితరణ అనంతరం అల్పాహార అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మోహన్ రెడ్డి..

కోసిగి నవంబర్ – 24 (పల్లెవెలుగు):





ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మరియు యంగ్ లీడర్ యువనేత ధరణి రెడ్డి ఆదేశం మేరకు ఆదోని మధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వందగల్ గ్రామానికి చెందిన కాలువ లక్ష్మయ్య కాలు సర్జరీ చేయించి మధు హాస్పిటల్ యాజమాన్య నీ మనోజ్ కుమార్ ని అడిగి మండల ఇంచార్జ్ మురళీ మోహన్ రెడ్డి వివరాలు తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న గౌడగల్ గ్రామానికి చెందిన సునీతమ్మ ను జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి ఆదోని మధు హాస్పిటల్ లో వారినీ పరామర్శించారు. కార్యకర్తలకు, నాయకులకు వారి కుటుంబాలకు అండగా ఎప్పుడు భీమ కుటుంబం అందుబాటులో ఉంటుందని ఎటువంటి సమస్య వచ్చిన బీమా కుటుంబం చూసుకుంటుందని వారీకి ఆయన భరోసా ఇచ్చారు.

## కోసిగిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం..

కోసిగి నవంబర్ –24 (పల్లెవెలుగు):





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు, కోసిగి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 24 నుండి 30 వ తేదీ వరకు జరిగే అన్నదాత సుఖీభవ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతన్నల మీకోసం మీ ఇంటికి కార్యక్రమం ద్వారా సోమవారం ఉదయం కోసిగి మండల కేంద్రంలో మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి అన్నదాతల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వక్రాణి వెంకటేష్, సి. నర్సారెడ్డి, నాడిగేని అయన్న, గాలేం వీరేష్, షోరూం వీరేష్, సాతనూరు కోసిగయ్య, అర్జున్, పంపా, దుబయ్య, వీరేష్, మైనార్టీ గౌస్, ఈశ్వర్ రెడ్డి, వీరయ్య, సొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి రెండు ఎకరాల బంజరు భూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి : సిపిఐ






### రెవిన్యూ అధికారుల కనుసన్నుల్లో దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా సిపిఐ ఆగ్రహం

### ఇంటి జాగా, బంజర భూమి సాధనకై తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నిరసన ధర్నా

**కలసపాడు నవంబర్ 24( పల్లె వెలుగు )**

కలసపాడు మండలంలో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాయినా, చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ లు అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కలసపాడు మండలంలో మామిళ్లపల్లె నరవ దళితులకు పది అడుగుల దూరంలో ఉన్న ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ ఒక్క సెంటు ఇంటి పట్టా ఇవ్వకపోవడం, ధనవంతులు మీరింత మేమంతా అని పంపకాలు పెట్టుకున్న రెవెన్యూ అధికారులు భూములకు కాపలా ఉండి ధనవంతులకు కట్టబెట్టడం, అదేవిధంగా చింతల పల్లె చెరువు సమీపంలో, అయ్యవారిపల్లె పొలము, తెల్లపాడు, వన్ బి లో, రామాపురం, తంబళ్లపల్లె గంగాయిపల్లి, ఇలా అనేక గ్రామాల లో నీ ప్రభుత్వ భూములు ఎకరాలకు ఎకరాలు దర్జాగా జెసిబి లు,, హిటాచిలు, డోజర్లు పెట్టి చదును చేసుకుంటే రెవెన్యూ అధికారులు కల్లుండి చూడలేని గుడ్డివాడిలా, చెవులు ఉండి వినలేని చెవిటి వాడిలా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సింధుజ దళితులు, ఎన్నిసార్లు చెప్పినా, మొరపెట్టుకున్న, అర్జీలు ఇచ్చిన, ఉపయోగం లేదు దానికి తోడు ధనవంతుల కోసం పనిచేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదనివారన్నారు.కలసపాడు టౌనుకు కూత వేట దూరంలో పుల్లారెడ్డి పల్లె గ్రామం లో ప్రభుత్వ బంజరు భూమి ఆక్రమించుకొని రూములు కట్టడం, దిబ్బలు, బర్రెలకు పాగా లా పేరుతో ఆక్రమించుకుంటే , రెవెన్యూ అధికారులకు తెలియదు, ఈ విధంగా ప్రతి గ్రామంలోని ప్రభుత్వ బంజర భూమి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఎండెకరాల బంజరు భూమి ఇవ్వాలని , గతంలో ఇప్పటికీ మూడుసార్లు రెవెన్యూ అధికారులకు అప్లికేషన్ ఇచ్చిన కింది స్థాయిలో ఉన్న విఆర్ఓ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి అర్హుల జాబితా తేల్చకపోవడం సిగ్గుచేటని వారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కాలయాపన చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని లేని పక్షంలో రిలే దీక్షలు చేపట్టి మండలంలోని ప్రతి పేదవారికి న్యాయం జరిగే వరకూ దీక్షలు చేపడుతామని రెవెన్యూ అధికారులను వారి హెచ్చరించారు. అనంతరం తాసిల్దారు మధురవాణి మేడం గారికి వినతిపత్రం అందించి మండలంలోని అనేకవంతమైన భూములకు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాము, పై అధికారులైన రెవెన్యూ అధికారులకు నివేదిక పంపడం జరిగింది పై ఉత్తర్వులు మేరకు మేము యాక్షన్ తీసుకుంటామని వారు చెప్పడం, అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్,ఏరియా సహాయ కార్యదర్శి పి వి రమణ, ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, సనమాల చెన్నయ్య, సఫా, మండల నాయకులు షరీఫ్ హరి, సుబ్బరాయుడు, చాంద్ భాష,ఓబులేసు,వరదరాజు, సునీల్, విజయేంద్ర, సలోమి, దుర్గయ్య, దానం, ప్రవీణ్, పరిమళ, మేరమ్మ, అధిక సంఖ్యలో మండలంలోని ప్రజలు, పాల్గొనడం జరిగింది.

# రెండు, మూడు రోజుల్లో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్... కొడంగల్‌లో సంచలన ప్రకటన చేసిన సీఎం రేవంత్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్ 24 (పల్లె వెలుగు) :**



పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రెండు రోజుల్లో వస్తుందని సీఎం రేవంత్ కొడంగల్ లో ప్రకటించారు. సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమైనవని.. అభివృద్ధికి అడ్డుపడేవారిని ఎన్నుకోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. కోడంగల్లోని యెంకేపల్లి రోడ్డులో అక్షయపాత్ర ఫౌండేషన్ మిడ్ డే మీల్స్ కిచెన్ బిల్డింగ్ కోసం రేవంత్ భూమిపూజ చేశారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తర్వాత బహిరంగసభలో పాల్గొన్నారు.

## కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్ గా మారుస్తాం

అభివృద్ధిలో కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్ గా మారుస్తామని.. సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటేనే ఆ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి ఉంటుందని.. ప్రతీ పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్నబియ్యం పంపిణీ చేపట్టామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం.. వారిని ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని తెలిపారు. అదానీ అంబానీలతో పోటీ పడేలా సోలార్ ప్లాంట్స్ నిర్వహణ మహిళలకు అప్పగించామని గుర్తు చేశారు. మీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంచి చదువు అందించడం ఒక్కటే మార్గం .మీ పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందన్నారు.

## ఏ విద్యార్థి కూడా ఆకలితో ఇబ్బంది పడకూడదు

అందుకే అక్షయ పాత్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నాం. ఏ విద్యార్థి కూడా ఆకలితో ఇబ్బంది పడకుండా చేస్తున్నామని తెలిపారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమం తీసుకున్నాం . బిడ్డల గురించి కన్నతల్లి ఆలోచించినట్లుగా%ా% మా ప్రభుత్వం ఆలోచించి వారి ఆకలి తీరుస్తోందని భరోసా ఇచ్చారు.

## ఎడ్యుకేషన్ హబ్ గా కొడంగల్

ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా మొదటి ప్రాధాన్యత కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్, వెటర్నరీ, అగ్రి, పారామెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలు , ఏటీసీలను, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సైనిక్ స్కూల్ తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి గొప్ప చదువులకోసం కొడంగల్ కు వెళ్లాలి అనేలా కొడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. 16 నెలల్లో అంతర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ హబ్ గా కొడంగల్ ను మార్చాలని ప్రయత్నిస్తున్నామని.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సారె ఇందిరమ్మ చీరలు

అధికారులు ప్రతీ ఆడబిడ్డకు చీర చేరేలా చూడాలన్నారు. పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలో ఉంటుంది ..రాజకీయాలకు అతీతంగా కొడంగల్ ను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు....

# అంతా మా ఇష్టం మేము చెప్పిందే వేదం..

**మేము అడిగినంత ఇస్తేనే వ్రతం పిటె కదలిస్తాం..**

**ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న పూజారుల.**

**పేరుకే ఎండోమెంట్..పెత్తనమంతా వారిదే..**

**ఆలయ హుండీలో కన్నా పూజారుల దక్షిణాలే ఎక్కువ.**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్ 24 (పల్లె వెలుగు) :**



ఉర్కొండ మండలంలోని ఊరుకొండ పేట దేవాలయంలో అభయుడి పవిత్ర పుణ్యక్షేత్రంలో అర్చకులు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా సాగుతుంది.వ్రతం చేయడానికి టికెట్ తీసుకున్న కూడా వ్రతం అయిపోయాక వ్రతం పీటే కదిలించాలంటే 500 నుండి 1000 రూపాయలు ఇవ్వాల్సిందే లేకుంటే రథం పీటే కదిలించేదే లేదు అంటూ పూజారుల గద్దింపులు దీంతో ఎంతో ఉత్సాహంగా భక్తి భావంతో పూజలు వ్రతాలు చేసి తమ మొక్కులను తీర్చుకోవడానికి అభయుడి సన్నిధికి వచ్చే భక్తులను అర్చకులు నిలువు దోపిడీ చేస్తు ఆలయ ప్రతిష్టతను అప్రతిష్టతపాలు చేస్తున్నారు ఆలయ పూజారులు నాగర్ కర్నూల్ జిల్లా,ఊర్కొండ మండలం ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి ఆలయ పూజారులు తమకు నచ్చిన వారు.. కాసులు ఇచ్చే వారికి పెద్దపీట వేస్తూ.. సామాన్య భక్తులకు చుక్కలు చూపిస్తున్నారని ఆలయ పూజారులు తమకు ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.ఆలయ నిర్వహణ అంతా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నా.. ఇక్కడ మాత్రం పూజారులదే పెత్తనం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూజారులను ప్రక్షాళన చేస్తే తప్ప మరో మార్గం లేదని భక్తులు పేర్కొంటున్నారు.

**సత్యనారాయణ స్వామి వ్రతాల్లోనూ వాహన పూజలోనూ దోపిడీ...**

ఆలయంలో ప్రతి నిత్యం సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తులు ఆచరిస్తారు.మంగళ,శని వారాల్లో వ్రతాల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది.వ్రతాల్లో పూజారుల దోపిడీ అంతా ఇంతా కాదు.వ్రతం ఆచరించిన వారి నుంచి ముక్కుపిండి మరీ డబ్బులు వసూలు చేస్తారు.సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించడానికి దేవాదాయ శాఖ కౌంటర్‌లో రూ.200 చెల్లించి రసీదు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇందుకుగానూ వ్రతాలను పూజారులు చేయించాలి.వ్రతం పూర్తయిన తర్వాత స్వామి వారి పీటను కదిలించాల్సి ఉంటుంది.ఈ సమయంలో500,1000 రూపాయల వరకు వారు అడినంత డబ్బులు ఇవ్వకపోతే వ్రతం పీటను కదిలించరు.అంతలా వారి డిమాండ్ ఉంటుంది.ఆలయం వద్ద వాహన పూజలు చేపించుకునే వారి ప్రతినిత్యం ఉంటుంది వాహన పూజకు ఆలయ రసీదు స్వీకరించిన కూడా 500 రూపాయలు కంచంలో పెడితేనే వాహన పూజ చేస్తారు పూజారులు దీంతో చాలామంది భక్తులు తమ వాహనాలను ఆలయ చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారి తిలకాన్ని తమ వాహనాలకు అంటించి ఎలాంటి పూజలు చేయించుకోకుండానే అక్కడి నుండి భక్తులు వెళ్ళిపోతున్న సందర్భాలు ఉన్నాయి.దేవాదాయ శాఖకు చెందిన పూజారి ఇద్దరు..అభయాంజనేయ స్వామి ఆలయంలో దేవాదాయ శాఖకు చెందిన ప్రధాన ఆలయంలోపూజారి ప్రవీణ్ కుమార్,తాత్కాలిక పనిచేస్తున్న పూజారులతో కలిసి. టెంపరరీ పూజారులదే ఇక్కడ పెత్తనమంతా.దేవాలయ శాఖ అధికారులనే బెదిరించిన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడ వారి తీరుపై నియోజకవర్గ ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.పూజారులపై చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం ఇప్పటికి కనీసం విచారణ కూడా చేపట్టకపోవడం విడ్డూరంగా ఉంది.

**ఆలయ హుండీలో కన్నా..పూజారులకు దక్షిణలే ఎక్కువ.**

ఇక్కడ ఆలయానికి వేలాదిగా వచ్చే భక్తుల వేసే కానుకలు ఉండి లేఖన పూజారుల దక్షిణాలే ఎక్కువగా వస్తున్నాయి పడి పూజారులు గర్భగుడిలో పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన హుండీ కి అడ్డంగా హారతి పల్లాలను అడ్డంపెట్టి హుండీలో వేయాల్సిన డబ్బులు హారతి పళ్లెంలో వేయాల్సిందిగా పూజారులు సైగలు చేస్తారు హారతి పళ్లెంలో డబ్బులు వేసిన వారికే హారతి తీసుకోవడానికి ఇస్తారు డబ్బులు వేయని వారు హారతి తీసుకునే ప్రయత్నం చేస్తే వారిని గద్దిస్తారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గవ్వలు వేస్తారు భూతాలు చేతబడులు అంటూ బెదిరింపులు.**

ఊరుకొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గరకి చాలా మంది భక్తులు అనారోగ్య సమస్యతో లేక మానసిక పరిస్థితిలు బాగాలేక పోవడం వల్ల ఆలయానికి వచ్చి 11రోజులు,21రోజులు,41రోజులు ఆలయ ప్రాంగణంలో ఉండి నిద్ర చేయడం వలన భక్తుల సమస్యలు తీరుతాయని వస్తుంటారు.ఇక్కడి అర్చకులు ఇలా వచ్చే భక్తులకు మాయమాటలు చెప్పి వారికి బుతాలు మరియు ఎవరో శాతబడులు చేసారని నమ్మించి వారికి బాగుచేస్తామని గవ్వలు వేసి భక్తుల దగ్గర డబ్బులను వసులు చేస్తున్నారు...

ఇట్టి విషయంపై ఆలయ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు...

# గురప్ప స్వామి దర్శనం - పలువురు కుటుంబాల కేశఖండన వేడుకల్లో పాల్గొన్న నల్లేరు విశ్వనాథ రెడ్డి

**పోరుమామిళ్ల, నవంబర్ 24 ( పల్లె వెలుగు)**



పోరుమామిళ్ల మండలంలోని గురప్ప గారి పల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మద్దిమాను గురప్ప స్వామి దేవాలయాన్ని బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి దర్శించారు. గురప్ప స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థుల అభ్యర్థనలు ఆలకించారు.తదనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన కేశఖండన కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీ అవధూత కాశీనాయన మండలం కేశవనాయుని కొట్టాల గ్రామ వాస్తవ్యులు నల్లేరు రమణారెడ్డి (సిద్ధారెడ్డి) మనవరాలి కేశఖండన, వడ్డమాను గ్రామ వాస్తవ్యులు ద్వారకచర్ల నారాయణరెడ్డి మనవడి కేశఖండన, అలాగే చింతకుంట బాలిరెడ్డి మనవడి కేశఖండన వేడుకల్లో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నల్లేరు విశ్వనాథ రెడ్డి ని సత్కరించి, ఆయన పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్యుడు అనుమతి లేనిదే మందులు వాడటం ప్రమాదకరం.

### తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్

**బద్వేల్ నవంబర్ 24 ( పల్లె వెలుగు)**



చిన్నచిన్న జబ్బులకు ఎక్కువ మోతాదులో యాంటీబయటిక్ మందులను వాడటం ,అలాగే వైద్యుడు అనుమతి లేకుండా తీసుకున్నట్లయితే ప్రమాదకర మని, తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో సోమవారం తిమ్మరాజు పల్లె పాఠశాలలో ప్రపంచ ఏ ఎమ్ ఆర్ అవగాహన వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, మన శరీరంలో కూడా వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ మందులు త్వరగా బాగవ్వాలని స్వంతంగా వాడినట్లయితే, మన శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, అనారోగ్యం కలుగుతుందన్నారు .జలుబుకు సిరప్ ను స్వంతంగా వాడకూడదన్నారు. వ్యాధిని బట్టి వైద్యుడు మందులను రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. లార్వాను పూర్తిగా నిర్మూలిస్తే దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. గ్రామంలో జ్వరాలు, లార్వా సర్వేలు చేస్తున్నామన్నారు. మండలంలో ఎలాంటి జబ్బులు జ్వరాలు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎం నారాయణమ్మ, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే.

**వెల్దండ నవంబర్ 24 పల్లె వెలుగు దినపత్రిక:**



వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో నవభారత నిర్మాత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి లు ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది , కేవలం జ్ఞానంతోనే సాధించిన మొట్టమొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ బాల్యంలో మన చివేతకు గురై, ఎన్నో అవమానాలు ఎదుర్కొని, విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదివి భారతదేశానికి పవిత్రమైన రాజ్యాంగాన్ని అందించారని ఆయన కొనియాడారు. జీవితంలో ప్రతి వ్యక్తి అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి, మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, గ్రామ యువకులు కొమ్ము కృష్ణ, బాల్ జంగయ్య, లింగం, యాదగిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం.

**వెల్దండ నవంబర్ 24 పల్లె వెలుగు దినపత్రిక:**

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ప్రధాని చేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తో పాటు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పల్లెలలోని అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని తెలిపారు. అనంతరం గ్రామంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి, గ్రామ యువ నాయకులు ఎన్నం శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకరయ్య,చిన్న జంగయ్య యాదవ్, బాణావతి శంకర్ నాయక్, వావిళ్ళ కృష్ణయ్య, ఎండి రషీద్, మట్ట భరత్ గౌడ్,వావిళ్ళ చిన్న పర్వతాలు, బిక్షమయ్య గౌడ్, ఏకుల రవి, మాజీ వార్డు సభ్యులు సందమల్ల కిషోర్, ఉమాపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com